ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో

✍ మీకు నిజం రాసే ధైర్యం ఉందా?

అందుకు

వార్త సంధ్య మీ వేదిక!

రండి — ప్రజల గళంగా,

నిజం కోసం మాతో కలవండి.

ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి

vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya

వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 182 శనివారం 20 - 06 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 182 Saturday 20 - 06 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

భూవివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

- రాష్ట్రంలో దశల వారీగా భూముల రీసర్వే
- వచ్చేనెల నుంచి తొలిదశలో 2240 గ్రామాల్లో ప్రారంభం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ వార్త సంధ్య :

భూ సమస్యలు, భూవివాదాలు లేని తెలంగాణను నిర్మించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో భూ సర్వే నిర్వహించాలని కీలక నిర్ణయం తీసుకుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీసర్వే కార్యక్రమాన్ని వచ్చే నెల నుంచి దశల వారీగా ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.శుక్రవారం నాడు రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలుండగా తొలి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల నుంచి 70 గ్రామాల చొప్పున మొత్తం 2240 గ్రామాలను ఎంపిక చేసి రీసర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని.. అది అతని జీవనాధారమని ప్రతి అంగుళం భూమికి స్పష్టమైన



హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్, ప్రతి రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణను భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఈ రీ-సర్వే కార్యక్రమం చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.రాష్ట్రంలో ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో 1936 నాటి నిజాం కాలం సర్వే రికార్డులే ప్రధాన ఆధారంగా ఉన్నాయని, కాలక్రమేణా భూముల విభజనలు, ఉపసంఖ్యలు పెరగడం, పట్టణీకరణ విస్తరించడం, పరిపాలనా సరిహద్దులు మారడం వల్ల అనేక ప్రాంతాల్లో భూముల అసలు హద్దులపై స్పష్టత లేకుండా పోయిందన్నారు. ఈ పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం - మిగతా 2 లో

రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా నవ భారత నిర్మాణం జరగాల్సి ఉంది



- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- రాహుల్ జన్మదినం సందర్భంగా గాంధీ భవన్ లో కేక్ కట్ చేసిన మహేశ్ గౌడ్
- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే రాహుల్ లక్ష్యమని వెల్లడి
- కార్పొరేట్ పెత్తందారుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తోందని విమర్శ

వార్త సంధ్య, హైదరాబాద్ , జూన్ 19 :

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నాంపల్లిలోని కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం 'గాంధీ భవన్'లో వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ భారీ కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ... దేశంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి, సమాన అవకాశాలు కల్పించడమే రాహుల్ గాంధీ ప్రధాన రాజకీయ లక్ష్యమని అన్నారు. "దేశంలో నిరుద్యోగం, నిత్యావసరాల ధరల పెరుగుదల వంటి కీలక సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ. దేశవ్యాప్తంగా వివిధ ఉద్యోగ నియామక పరీక్షల్లో తరచూ జరుగుతున్న పేపర్ లీకేజీల వల్ల - మిగతా 2 లో



మూసీ రివర్ ఫ్రంట్ కు కేంద్రం అనుమతి

- ధన్యవాదాలు తెలిపిన రేవంత్ రెడ్డి
- రక్షణ శాఖ భూములు వినియోగించుకునేందుకు కేంద్రం అనుమతి
- 83.81 ఎకరాల డిఫెన్స్ భూమి వినియోగించుకోవడానికి క్లియరెన్స్ ఇచ్చిన కేంద్రం
- వేగవంతం కానున్న మూసీ ఫేజ్-1 పనులు

వార్త సంధ్య, హైదరాబాద్ , జూన్ 19 :


తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్టులో ఒక కీలక ముందడుగు పడింది. హైదరాబాద్‌లోని బాపూఘాట్‌ను 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుగా అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే రక్షణ శాఖ భూములను - మిగతా 2 లో

తెలంగాణలో మూడు రోజులు రిజిస్ట్రేషన్లు బంద్

- సర్వర్ మెయింటెనెన్స్ కారణంగా జూన్ 26 నుంచి 28 వరకు బంద్
- ప్రజలకు ఇబ్బంది కలగకుండా సెలవు రోజుల్లో నిర్వహణ పనులు
- ఐదేళ్లలో ఇదే మొదటి ప్రధాన అప్‌గ్రేడ్ అని తెలిపిన అధికారులు
- జూన్ 29 నుంచి యథావిధిగా సేవలు పునఃప్రారంభం

వార్త సంధ్య, హైదరాబాద్ , జూన్ 19 :

తెలంగాణవ్యాప్తంగా ఆస్తుల రిజిస్ట్రేషన్లు, ఇతర అనుబంధ ఆన్‌లైన్ సేవలు మూడు రోజుల పాటు నిలిచిపోనున్నాయి. సర్వర్ల నిర్వహణ, అప్‌గ్రేడేషన్ పనుల కారణంగా జూన్ 26 నుంచి 28వ తేదీ వరకు ఈ సేవలు అందుబాటులో ఉండవని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ స్పష్టం చేసింది.దాదాపు ఐదేళ్ల తర్వాత చేపడుతున్న ఈ కీలకమైన నిర్వహణ పనుల



ద్వారా సర్వర్ల పనితీరును, భద్రతను మరింత మెరుగుపరచనున్నట్లు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత వేగవంతమైన, సులభతరమైన సేవలు అందించడమే ఈ అప్‌గ్రేడేషన్ ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు.ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ షట్‌డౌన్‌ను సెలవు దినాల్లో నిర్ణయించారు. జూన్ 26న - మిగతా 2 లో

ఫుట్‌పాత్‌పై నడక ప్రాథమిక హక్కు

- సుప్రీంకోర్టు కీలక తీర్పు
- ఫుట్‌పాత్‌పై నడవడం ప్రాథమిక హక్కుగా సుప్రీంకోర్టు ప్రకటన
- మోటారు వాహనాల కన్నా పాదచారులకే అధిక ప్రాధాన్యం
- ఫుట్‌పాత్‌ల నిర్మాణం, నిర్వహణ స్థానిక సంస్థల బాధ్యత అని స్పష్టీకరణ
- కర్ణాటకలో బాలుడి మృతి ఘటనపై విచారణ సందర్భంగా కీలక తీర్పు

వార్త సంధ్య, ఢిల్లీ, జూన్ 19 :

దేశంలో పాదచారుల భద్రతకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం ఒక కీలక తీర్పును వెలువరించింది. సక్రమంగా నిర్మించి, నిర్వహించే ఫుట్‌పాత్‌లపై నడవడం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం - మిగతా 2 లో



మా అత్త త్వరగా చనిపోయేలా చూడు స్వామీ

- అనంతపురం ఆలయ హుండీలో కోడలి వింత మొక్కు.. అవాక్కైన అధికారులు!
- అనంతపురం జిల్లా ఆలయ హుండీలో వెలుగులోకి వచ్చిన వింత కోరిక
- మా అత్త చనిపోవాలంటూ ఓ మహిళ కరెన్సీ నోటుపై రాసి హుండీలో వేసిన వైనం
- అత్త వేధింపులు తట్టుకోలేకపోతున్నానని నోటుపై రాసిన సదరు మహిళ
- కుటుంబ కలహాలు, మానసిక ఒత్తిళ్లకు ఇది నిదర్శనమని చర్చ

ట్రంప్ మాట బేఖాతరు లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు




- దక్షిణ లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు
- వైమానిక దాడుల్లో దాదాపు 16 మంది మృతి
- ఇటీవలే అమెరికా-ఇరాన్ మధ్య ఒప్పందం
- ఒప్పందం ప్రకారం లెబనాన్‌పైనా సైనిక చర్యలు ఆపాలి
- అమెరికా హెచ్చరికలను బేఖాతరు చేసిన నెతన్యాహు

పారేసే ఉడన్ నూడుల్స్‌తో కాగితం తయారు!



- నూడుల్స్ తో జపాన్ శాస్త్రవేత్తల వినూత్న సృష్టి
- ఈ కాగితం దృఢంగా ఉండటంతో పాటు పూర్తిగా మట్టిలో కలిసిపోతుంది
- ఒక సర్వింగ్ నూడుల్స్‌తో 5 నుంచి 10 A4 సైజు షీట్ల తయారీ
- స్థానిక సంస్థ భాగస్వామ్యంతో వికలాంగులకు ఉపాధి కల్పన

గుడివాడ అమర్‌నాథ్‌కు మహిళా కమిషన్ నోటీసులు



- హోంమంత్రి అనితపై వ్యాఖ్యల నేపథ్యంలో అమర్‌నాథ్‌పై మహిళా కమిషన్ సీరియస్
- ఈ నెల 24న విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశం
- సుమోటోగా కేసు నమోదు చేసినట్లు తెలిపిన కమిషన్
- తన వ్యాఖ్యలను టీడీపీ వక్రీకరించిందన్న గుడివాడ అమర్‌నాథ్
- మహిళల గౌరవానికి భంగం కలిగించేలా వ్యాఖ్యలు ఉన్నాయని కమిషన్ భావన

వార్త సంధ్య, అమరావతి, జూన్ 19 :

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యల విషయంలో వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది.ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసినట్లు కమిషన్ స్పష్టం చేసింది.వివరణ - మిగతా 2 లో

రూ.27 కోట్లతో అరణ్యరామం

- శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్
- మంగళగిరి బ్రహ్మానందపురం అటవీప్రాంతంలో అరణ్యరామం నిర్మాణం
- సుమారు రూ.27 కోట్ల వ్యయంతో అరణ్యరామం నిర్మాణం

వార్త సంధ్య, అమరావతి, జూన్ 19 :

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వన్యప్రాణుల సంరక్షణకు పలు కార్యక్రమాలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే గుంటూరు జిల్లా బ్రహ్మానందపురం - మిగతా 2 లో

ఆర్థిక కార్యకలాపాలు పుంజుకునేలా బ్యాంకర్లు సహకరించాలి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం
- ఎస్ఎల్‌బీసీ సమావేశంలో 2026-27 వార్షిక రుణ ప్రణాళికపై చర్చ
- వ్యవసాయ రంగం, ఎంఎస్ఎంఈ, స్వయం సహాయ సంఘాలపై సమీక్ష
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక రుణ ప్రణాళిక విడుదల

వార్త సంధ్య, అమరావతి, జూన్ 19 :

రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు మరింత పుంజుకునేందుకు వీలుగా సహకారం అందించాలని బ్యాంకర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. సచివాలయం ఐదో బ్లాక్‌లో 235వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. 2026-27 వార్షిక రుణ ప్రణాళికపై బ్యాంకర్లతో చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ రంగాలకు రూ.8.10 లక్షల కోట్ల మేర రుణాలను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు.



డిజిటల్ ఆర్థిక నేరాల నియంత్రణ దిశగా బ్యాంకులు చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. డిజిటల్ అరెస్టులు, ఇతర సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఓ ప్రత్యేక ఎస్ఓపీని రూపొందించాలని సూచించారు.వ్యవసాయం సహా ప్రాధాన్యతా రంగాలకు రూ.5.4 లక్షల కోట్లు, ఇతర రంగాలకు రూ.2.70 లక్షల కోట్లు ఇవ్వాలని ప్రణాళిక చేశారు. ప్రత్యేకించి వ్యవసాయ రంగానికి రూ.3.60 లక్షల కోట్లు, పంట రుణాల కింద రూ.2 లక్షల కోట్లు ఇవ్వాలని బ్యాంకులు నిర్ణయించాయి. వ్యవసాయ యాంత్రీకరణ రూ.10,693 కోట్ల మేర ఆర్థిక సహకారం అందించాలని - మిగతా 2 లో

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు

సంపాదకీయం

మతవివాదంలో మాన్!

వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు పోబోతున్న తరుణంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ పెద్ద వివాదంలోనే చిక్కుకున్నారు. ఆ వీడియోలో ఉన్నది నేను కాదు, అది ఫేక్ అంటూ ఆయన చేసిన వాదనను సిక్కుల అత్యున్నత ఆధ్యాత్మిక, మత సంస్థ అకాల్‌తఖ్త్ తిరస్కరించి, ఆయనను 'గురుద్రోహి'గా ప్రకటించింది. సిక్కు గురువుల చిత్రపటాలపై భగవంత్ మాన్ మద్యం చల్లుతున్నట్టుగా ఉన్న ఆ వీడియో కృత్రిమమేధతో సృష్టించినదని, అందులో ఉన్న వ్యక్తి కొలతలకూ తనకూ పోలికే లేదని ఆకాల్‌తఖ్త్ ముందు మాన్ వాదించారు. కానీ, ఐదుగురు సింగ్ సాహెబ్‌ల సమావేశం ఆయనను దోషిగా నిర్ధారించింది. భారత ప్రభుత్వం గుర్తించిన రెండు అత్యున్నతస్థాయి ఫోరెన్సిక్ ల్యాబ్‌లలో ఆ వీడియోను పరీక్షిస్తే అది నకిలీది కాదని, ఏఐతో రూపొందించలేదని నిర్ధారణ అయిందంటూ గురుద్రోహి మాన్‌తో సిక్కు సమాజం ఏ సంబంధాలూ పెట్టుకోకూడదని అకాల్‌తఖ్త్ ఆదేశాలు జారీ చేసింది. ఇలా వెలివేయడంతో పాటు, ఆప్ ప్రభుత్వం ఇటీవల చేసిన ఒక చట్టంమీద వివరణ కోరుతూ మొత్తం మంత్రివర్గాన్ని, అన్ని పార్టీలకు చెందిన సిక్కు ఎమ్మెల్యేలను ఈనెల 29న తమ సమక్షంలో హాజరుకావాలని ఆకాల్‌తఖ్త్ ఆదేశాలు జారీచేసింది. గురుగ్రంథ్ సాహెబ్‌ను అవమానపరచినవారికి శిక్షలు విధించే ఈ చట్టాన్ని శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ (ఎస్‌జీపీసీ)ని సంప్రదించకుండా తేవడం వెనుక పంథ్‌ను చీల్చే, దాని అధికారాలను లాక్కొనే దురుద్దేశాలు ఉన్నాయన్నది అకాల్‌తఖ్త్ వాదన. మాన్‌ను అది 'పంథ్ విరోధి'గా ప్రకటించింది. మతపెద్దల ఆదేశాలు, ఆగ్రహాలు మాన్ ప్రభుత్వాన్ని తక్షణం కూల్చకపోయినా, మతంతో ముడిపడిన ఈ వివాదాన్ని మిగతాపార్టీలు చక్కగా ఉపయోగించుకుంటున్నాయి. అసెంబ్లీ ఎన్నికల తరువాత కూడా ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగుతాడని ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఇటీవలే ఘనంగా ప్రకటించారు కూడా.మాన్ రాజీనామా చేయాలని విపక్షం అంతా పట్టుబడుతోంది. మతంతో గేమ్స్ వద్దు, వెంటనే దిగిపో అని కాంగ్రెస్, బీజేపీ నాయకులు హితోపదేశం చేస్తున్నారు. చివరకు, ఇదే మతదూషణ నిందను గతంలో ఎదుర్కొని బాధలు పడ్డ బాదల్ కూడా ఈ పరిణామాన్ని తనకు అనుకూలంగా వాడుకుంటున్నారు. అకాల్ తఖ్త్ సాహెబ్ సర్వోన్నత అధికారాన్ని గౌరవించి తప్పుకో, లేదా మళ్ళీ మరో నేరం చేసినవాడవవుతావని హెచ్చరిస్తున్నారు. మాన్ ఎన్ని వివరణలు ఇచ్చినా, అకాల్‌తఖ్త్ చర్యలు ఆయన ప్రభుత్వంమీద తీవ్ర ఒత్తిడి పెంచాయి. సజీవ గురువుగా సిక్కులు గౌరవించే గురుగ్రంథ్ సాహెబ్ అపవిత్రం కాకుండా నిలువరించడానికి ఒక సవరణ చట్టాన్ని తెచ్చి కూడా ఆయన మత పెద్దల ఆదరణ పొందలేకపోయారు. అకాల్‌తఖ్త్‌లో కొందరు తనకు వ్యతిరేకంగా ఈ కుట్ర చేశారని ఆయన వాదన. ఆ పీఠాన్ని గౌరవిస్తున్నట్టుగా మాట్లాడుతూనే, ఈ పరిణామాన్ని పెద్దగా పట్టించుకోనట్టుగా నటిస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ఆయన ప్రజలకే జవాబుదారీ కానీ, ఆకాల్‌తఖ్త్‌కు జడవాల్సిన అవసరం కూడా లేదు. కానీ, అంతిమంగా ఓటర్లు ఈ 'గురుద్రోహి' విషయంలో ఎలా ఆలోచిస్తారన్నదే ముఖ్యం.ఎమ్మెల్యేలు, మంత్రులను సైతం అకాల్‌తఖ్త్ తన ముందుకు రమ్మంటూ ఆదేశాలు జారీచేసింది. అసెంబ్లీ, గవర్నర్, న్యాయస్థానాలు, రాజ్యాంగానికి మాత్రమే జవాబుదారీగా ఉండాల్సిన వాళ్ళని ఈ మతపీఠం తనకు సమాధానం చెప్పుకోవాలని అంటోంది. గురుగ్రంథ్ సాహెబ్ గౌరవాన్ని సమున్నతంగా నిలబెట్టాల్సిన ఆ సంస్థ సదరు చట్టం బలహీనంగా ఉన్న పక్షంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించవచ్చు, దానిని అపవిత్రం చేసే చర్యల నిరోధానికి మరింత గట్టిగా కృషిచేయమని కోరవచ్చు. కానీ, అత్యంత కఠినమైనదిగా పలువిమర్శలు ఎదుర్కొన్న ఓ చట్టాన్ని అది కేవలం తమ అధికారాలను బలహీనపరుస్తుందన్న అనుమానంతో తప్పుబడుతోంది. దాని రూపకల్పనలో పాలుపంచుకున్న వారందరినీ తనముందుకు వచ్చి సమాధానం చెప్పుకోవాలని అంటోంది.

ఆర్థిక కార్యకలాపాలు పుంజుకునేలా బ్యాంకర్లు సహకరించాలి

మొదటిపేజీ తరువాయి - రుణ ప్రణాళికలో ఖరారు చేశారు. ఎంఎస్ఎంఈ రంగానికి రూ.1.55 లక్షల కోట్లు, మైక్రో ఎంటర్ ప్రైజెస్ కోసం రూ.70 వేల కోట్లు, గృహ నిర్మాణానికి రూ.11,500 కోట్లు, విద్యా రుణాలకు రూ.2,500 కోట్లు కేటాయిస్తున్నట్లు రుణ ప్రణాళికలో వెల్లడించాయి.2025-26లో వ్యవసాయ రంగానికి రూ. 3 లక్షల 86 వేల 249 కోట్ల రుణం ఇచ్చినట్లు బ్యాంకర్లు వివరించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రూ. లక్షా 17 వేల 357 కోట్లు, ప్రాధాన్యతా రంగానికి రూ. 5 లక్షల 19 వేల 693 కోట్ల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో రుణ వితరణ 137 శాతం మేర ఉన్నట్టు బ్యాంకర్లు సీఎం చంద్రబాబుకు వివరించారు.

గుడివాడ అమర్‌నాథ్‌కు మహిళా కమిషన్ నోటీసులు

మొదటిపేజీ తరువాయి - ఇచ్చేందుకు జూన్ 24వ తేదీ ఉదయం 11 గంటలకు కమిషన్ ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని అమర్‌నాథ్‌ను నోటీసులో ఆదేశించారు. తన వ్యాఖ్యలకు సంబంధించి తగిన ఆధారాలతో సహా వివరణ ఇవ్వాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా స్పందించని పక్షంలో, అందుబాటులో ఉన్న ఫిర్యాదులు, వీడియో క్లిప్‌లు, ఇతర ఆధారాల బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని కమిషన్ హెచ్చరించింది.ఇటీవల మంత్రి అనితను ఉద్దేశిస్తూ అమర్‌నాథ్ పరుష వ్యాఖ్యలు చేశారు. ఆమెను "మేకప్ మినిస్టర్" అని, ఆమె మేకప్‌తో గోడలకు పుట్టీ పెట్టుకోవచ్చని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి.అయితే, తన వ్యాఖ్యలపై అమర్‌నాథ్ తర్వాత స్పందించారు. టీడీపీ తన మాటలను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తోందని ఆరోపించారు. తాను మహిళలను గానీ, ఏ వర్గాన్ని గానీ కించపరచలేదని, ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యలకు మాత్రమే బదులిచ్చానని తెలిపారు. తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని, భవిష్యత్తులో అనిత తీరు మారకపోతే ఇలాగే స్పందిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలను మహిళల గౌరవానికి భంగం కలిగించేవిగా పరిగణిస్తూ మహిళా కమిషన్ ఈ చర్యలు చేపట్టింది.

భూవివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి - సమగ్ర రీ-సర్వే చేపడుతోందని తెలిపారు.భూ వివాదాల పరిష్కారంలో భాగంగా రాష్ట్రంలో నిజాం కాలం నుంచి నక్షాలు లేని 378 గ్రామాలను గుర్తించామని, వాటిలో ఇప్పటికే 5 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేసి భూదార్ నంబర్లు కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన 373 గ్రామాల్లో కూడా రోవర్స్ వంటి ఆధునిక సాంకేతికతతో సర్వే పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు.గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు పూర్తిగా స్వస్తి చెబుతున్నామని మంత్రి తెలిపారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్, క్యూజీఐఎస్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతిలో భూముల సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే 411 రోవర్స్ కొనుగోలు చేయగా, త్వరలో మరో 400 రోవర్స్ కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు.

ప్రతి సర్వే నంబర్‌కు భూదార్

భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూకమతానికి ఖచ్చితమైన హద్దులను నిర్ణయించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆధార్ తరహాలో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపుగా భూదార్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. డీజీపీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేసి భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉండగా, ప్రస్తుతం అవి 2 కోట్ల 29 లక్షలకు పెరిగాయని రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూదార్ నంబర్లు కేటాయించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించిందన్నారు.రీ-సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన మానవ వనరులను ప్రభుత్వం సమకూర్చిందని, 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి లైసెన్సులు జారీ చేశామని, భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది సర్వేయర్లను నియమించామని చెప్పారు. రాష్ట్రంలోని రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి కమతానికి ఖచ్చితమైన సరిహద్దులు, ప్రత్యేక పటాలు సిద్ధమవుతాయని, తద్వారా భూ యాజమాన్యంపై ఎలాంటి వివాదాలకు తావు ఉండదన్నారు. భూ భారతి చట్టం ద్వారా సాగు భూముల రిజిస్ట్రేషన్లకు సర్వే పటం తప్పనిసరి చేసిన నేపథ్యంలో రీ-సర్వే ద్వారా భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ప్రక్రియలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా మారనున్నాయని తెలిపారు.

మూసీ రివర్ ఫ్రంట్ కు కేంద్రం అనుమతి

మొదటిపేజీ తరువాయి - వినియోగించుకునేందుకు వీలుగా కేంద్రం పని అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ అనుమతుల ప్రకారం... ఆర్టిలరీ సెంటర్ గోల్కొండ పరిధిలోని సుమారు రూ. 533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల రక్షణ శాఖ భూమిని గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ అభివృద్ధి పనుల కోసం వినియోగించుకోవడానికి కేంద్రం క్లియరెన్స్ ఇచ్చింది. లీగల్, డిఫెన్స్ నిబంధనల ప్రకారం ఇరు ప్రభుత్వాల మధ్య జరిగిన సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం ఈ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ ప్రక్రియకు కేంద్ర రక్షణ శాఖ తుది ఆమోదం తెలిపింది. దీంతో బాపూఘాట్ పరిసరాల్లో ప్రతిపాదిత అంతర్జాతీయ స్థాయి స్మారక చిహ్నాలు, పర్యాటక హంగుల నిర్మాణానికి ఉన్న ప్రధాన లీగల్ అడ్డంకులు తొలగిపోయాయి.మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అనుమతులు లభించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. "మూసీ పునరుజ్జీవం, రివర్ ఫ్రంట్ అభివృద్ధికి సంబంధించి మా ప్రభుత్వం పెట్టుకున్న సుదూర లక్ష్యాలు సాధించడంలో ఇదో చారిత్రాత్మక మైలురాయి. మూసీ పరివాహక ప్రాంతాన్ని కేవలం కాంక్రీట్ కట్టడాలుగా కాకుండా.. పర్యావరణ, సాంస్కృతిక, అద్భుతమైన ప్రజా ఆస్తిగా మార్చడమే మా ప్రభుత్వ ప్రధాన సంకల్పం" అని సీఎం స్పష్టం చేశారు. కేంద్రం ఇచ్చిన క్లియరెన్స్‌తో మూసీ ఫేజ్-1 పనులు మరింత వేగవంతం కానున్నాయి.

రూ.27 కోట్లతో అరణ్యారామం

మొదటిపేజీ తరువాయి - అటవీ శాఖ ప్రాంతంలో 'అరణ్యారామం' అనే పేరిట నిర్మించనున్న భవనానికి ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. సుమారు రూ.27 కోట్లతో నిర్మించనున్న ఈ భవనంలో మానవ, వన్యప్రాణి సంఘర్షణ నివారణ కేంద్రం, ఫారెస్ట్ ఫైర్ కమాండ్ కంట్రోల్ సెంటర్, స్టేట్ టైగర్ మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. వీటితోపాటు చిత్తూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోకి సరిహద్దు రాష్ట్రాల నుంచి వస్తున్న ఏనుగుల రాకపోకలను మానిటరింగ్ చేసే కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. వీటికోసం రెండు హెక్టార్లలో భవనం నిర్మించనున్నారు.భూమి పూజ అనంతరం పవన్ కల్యాణ్ అనంతరం ఎయిమ్స్‌కు వెళ్లే మార్గంలో మొక్కలు నాటారు. అరణ్యారామం డిజైన్లను పరిశీలించారు. అక్కడ కల్పించబోయే సౌకర్యాలు, అందించే శిక్షణ గురించి అటవీ శాఖ అధికారులను అడిగి



తెలుసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని దూలపల్లిలో అటవీ అధికారుల శిక్షణ కేంద్రం ఉండేది. రాష్ట్ర విభజన తర్వాత శిక్షణకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో అరణ్యారామం పేరుతో శిక్షణ కేంద్రానికి అడుగులు పడ్డాయి.అరణ్యారామం భూమిపూజ అనంతరం అటవీ శాఖ సిబ్బందితో కలిసి పవన్ ఫొటోలు దిగారు. అటవీ శాఖ తరపున మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా స్వయంగా ఓ మొక్క నాటి ప్రారంభించారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, అటవీ శాఖ స్పెషల్ సెక్రటరీ కాంతిలాల్, దండి అటవీ దళపతి చలపతిరావు సహా పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వన్యప్రాణులకు, మనుషులకు మధ్య ఎలాంటి యుద్ధ వాతావరణం కనిపించకూడదు. వాటి వల్ల మనుషులకు, మనుషుల వల్ల వాటికి ఎలాంటి ప్రాణాపాయం ఉండకూడదు. ఈ లక్ష్యాలతోనే రూపుదిద్దుకుంది ప్రాజెక్టు.దీనికి గతంలోనే ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే.

ఫుట్‌పాత్‌పై నడక ప్రాథమిక హక్కు

మొదటిపేజీ తరువాయి - చేసింది. మోటారు వాహనాల రాకపోకల కంటే పాదచారుల హక్కులకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ధర్మాసనం తేల్చి చెప్పింది.జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ ఏ.ఎస్. చందూర్‌కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(డి) (దేశవ్యాప్తంగా స్వేచ్ఛగా సంచరించే హక్కు), ఆర్టికల్ 21 (జీవించే హక్కు)లలో భాగంగానే ఫుట్‌పాత్‌పై నడిచే హక్కు కూడా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. గౌరవప్రదమైన జీవనానికి సురక్షితమైన ఫుట్‌పాత్‌లు అత్యవసరమని, వాటిని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జస్టిస్ నరసింహ తన తీర్పులో వివరించారు.కర్ణాటకలో చోటుచేసుకున్న ఒక విషాద ఘటన ఈ తీర్పునకు నేపథ్యంగా నిలిచింది. పాఠశాలకు వెళుతున్న ఒక బాలుడిని లారీ ఢీకొట్టడంతో అతడు మరణించాడు. ఆ ప్రాంతంలో సరైన ఫుట్‌పాత్ లేకపోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని తేలింది. ఈ కేసులో బాధితుడి కుటుంబానికి చెల్లించాల్సిన పరిహారాన్ని సుప్రీంకోర్టు రూ.11.44 లక్షలకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది.దేశంలోని నగరాల్లో ఫుట్‌పాత్‌లు సక్రమంగా లేకపోవడం, ఆక్రమణలకు గురికావడం లేదా పూర్తిగా అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను కోర్టు ప్రస్తావించింది. దీనిని ఒక నాగరికతా సమస్యగా న్యాయస్థానం అభివర్ణించింది. రహదారులు ఉన్న ప్రతిచోటా ఫుట్‌పాత్‌లను నిర్మించి, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, పంచాయతీలదేనని గుర్తు చేసింది. పాదచారుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని సూచించింది. ఈ చారిత్రాత్మక తీర్పు భవిష్యత్తులో పట్టణ ప్రణాళిక విధానాలపై గణనీయమైన ప్రభావం చూపుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

తెలంగాణలో మూడు రోజులు రిజిస్ట్రేషన్లు బంద్

మొదటిపేజీ తరువాయి - మొహర్రం పబ్లిక్ హాలిడే, జూన్ 28 ఆదివారం కావడంతో కేవలం ఒకే ఒక పనిదినమైన జూన్ 27 (శనివారం) మాత్రమే సేవలపై ప్రభావం పడనుంది. ఇప్పటికే జూన్ 27వ తేదీ కోసం స్లాట్లు బుక్ చేసుకున్న వారికి, వాటిని జూన్ 25వ తేదీకి మార్చినట్లు అధికారులు వెల్లడించారు.ఈ మూడు రోజుల పాటు రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్, ఆన్‌లైన్ పోర్టల్స్‌లు పనిచేయవు. జూన్ 29వ తేదీ నుంచి సేవలు యథావిధిగా పునఃప్రారంభమవుతాయని, పౌరులు దీనికి అనుగుణంగా తమ పనులను ప్రణాళిక చేసుకోవాలని అధికారులు సూచించారు.

ట్రంప్ మాట బేఖాతరు.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

మొదటిపేజీ తరువాయి - ఇరాన్-అమెరికా మధ్య తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన గంటల్లోనే మళ్లీ ఉద్రిక్తతలు మొదల య్యాయి. లెబనాన్ దక్షిణ ప్రాంతాలపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 16 మంది మరణించినట్లు అక్కడి ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది. దీంతో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ ఆందోళనకరంగా మారింది.దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాలపై గురువారం రాత్రి నుంచి దాడులు కొనసాగుతున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. మరోవైపు హెజ్బొల్లా కూడా ఆ ప్రాంతంలో తీవ్ర ఘర్షణ జరుగుతోందని తెలిపింది. ఈ పరిణామం ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన తాజా ఒప్పందానికి సవాల్‌గా మారింది. ఆ ఒప్పందం ప్రకారం లెబనాన్‌తో సహా అన్ని ప్రాంతాల్లో సైనిక చర్యలు వెంటనే నిలిపివేయాలి. అలాగే లెబనాన్ సార్వభౌమాధికారాన్ని గౌరవించాల్సి ఉంటుంది.అయితే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మాత్రం వెనక్కి తగ్గేది లేదనే సంకేతాలు ఇచ్చారు. హెజ్బోల్‌లా నుంచి ముప్పు పూర్తిగా



తొలగే వరకు లెబనాన్‌లో సైనిక చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. మరోవైపు ఇరాన్-అమెరికా ప్రతినిధుల మధ్య స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన తదుపరి చర్చలు కూడా వాయిదా పడ్డాయి. శాశ్వత శాంతి ఒప్పందంపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు.అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ. వాన్స్.. స్విట్జర్లాండ్ పర్యటనను వాయిదా వేసుకున్నారు. అధికారికంగా సాంకేతిక కారణాలే కారణమని వైట్‌హౌస్ తెలిపింది. కానీ, లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతుండటంతో ఇరాన్ తన ప్రతినిధి బృందాన్ని పంపడంలో జాప్యం చేస్తోందన్న వార్తలు వెలువడ్డాయి. ఇటీవలే అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేశారు. దీంతో పశ్చిమాసి యాలో ఉద్రిక్తతలు తగ్గుతాయన్న ఆశలు వ్యక్తమయ్యాయి. కానీ లెబనాన్‌లో తాజా దాడులతో ఆ ఆశలపై నీళ్లు చల్లినట్లైంది. ఒప్పందం తర్వాత మాట్లాడిన వాన్స్.. ఇజ్రాయెల్‌కు పరోక్ష హెచ్చరిక కూడా చేశారు. ప్రస్తుతం ప్రపంచంలో ఇజ్రాయెల్ పట్ల అత్యంత సానుకూలంగా వ్యవహరిస్తున్న నాయకుడు ట్రంప్ మాత్రమేనని వ్యాఖ్యానించారు.ఇప్పటికే యుద్ధంతో అల్లకల్లోలంగా మారిన పశ్చిమాసియాలో పరిస్థితులు ఏ దిశగా వెళ్తాయన్న దానిపై ప్రపంచ దేశాలు నిశితంగా గమనిస్తున్నాయి. లెబనాన్‌లో హింస ఆగకపోతే ఇరాన్-అమెరికా శాంతి ప్రయత్నాలకు గండిపడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

పారేసే ఉడన్ నూడుల్స్‌తో కాగితం తయారు!


మొదటిపేజీ తరువాయి - జపాన్‌కు చెందిన పరిశోధకులు ఒక అద్భుతమైన ఆవిష్కరణను వెలుగులోకి తీసుకువచ్చారు. ఆహార యోగ్యం కాని, వ్యర్థంగా పారేసే నూడుల్స్ సహాయంతో అత్యంత దృఢమైన, పర్యావరణహిత కాగితాన్ని వారు రూపొందిస్తున్నారు. ఉడన్ నూడుల్స్‌కు ప్రసిద్ధి చెందిన కాగవా ప్రిఫెక్చర్‌లో ఆహార వ్యర్థాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా ఈ వినూత్న ప్రక్రియను అభివృద్ధి చేశారు.కాగవా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ నవోటకా టనాకా నేతృత్వంలోని బృందం ఈ పరిశోధన చేపట్టింది. ఈ ప్రక్రియలో భాగంగా, పారేసిన నూడుల్స్‌ను నీరు, ఎంజైమ్‌లతో కలిపి గ్లూకోజ్‌గా మారుస్తారు. అనంతరం ఈ గ్లూకోజ్‌ను ఎసిటిక్ యాసిడ్ బ్యాక్టీరియాకు ఆహారంగా ఇస్తారు. కొన్ని రోజుల వ్యవధిలో, ఈ సూక్ష్మజీవులు నీటి ఉపరితలంపై సెల్యులోజ్‌తో కూడిన ఒక పలుచని పొరను సృష్టిస్తాయి. ఆ పొరను సేకరించి, గాలికి ఆరబెట్టడం ద్వారా నాణ్యమైన కాగితాన్ని తయారు చేస్తారు.ఈ పద్ధతిలో తయారైన కాగితం సాధారణ కాగితం కంటే ఎంతో దృఢంగా ఉండటమే కాకుండా, నీటిలో తడిసినా సులభంగా చిరగదని పరిశోధకులు వెల్లడించారు. అంతేకాకుండా, ఇది పూర్తిస్థాయిలో బయోడిగ్రేడబుల్ కావడంతో పర్యావరణానికి ఎంతో మేలు చేకూరుస్తుంది. ఒక సర్వింగ్ ఉడన్ నూడుల్స్‌తో సుమారు 5 నుంచి 10 వరకు ఏ4 సైజు కాగితపు షీట్లను తయారు చేయవచ్చని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.ఈ పరిశోధన కేవలం ప్రయోగశాలలకే పరిమితం కాకుండా, ఇప్పటికే ఒక స్థానిక



సామాజిక సంక్షేమ సంస్థకు ఈ సాంకేతికతను బదిలీ చేశారు. తద్వారా దివ్యాంగులకు నూతన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. స్థానిక రెస్టారెంట్లు తాము పారేసే నూడుల్స్‌ను ఈ తయారీ కోసం అందజేస్తుండటంతో, ఆహార వ్యర్థాల నిర్మూలనలో సమాజ భాగస్వామ్యం కూడా పెరిగింది. భవిష్యత్తులో ఈ కాగితాన్ని ప్యాకేజింగ్ మెటీరియల్‌గా, చేపల ఎరగా ఉపయోగించే అంశాలను కూడా పరిశీలిస్తున్నారు.

మా అత్త త్వరగా చనిపోయేలా చూడు స్వామీ

మొదటిపేజీ తరువాయి - సాధారణంగా గుడికి వెళ్లిన భక్తులు తమకు మంచి జరగాలని, ఉద్యోగం రావాలని, ఆరోగ్యం కుదుటపడాలని దేవుడిని కోరుకుంటారు. కానీ, ఓ మహిళ మాత్రం తన అత్త చనిపోవాలని దేవుడికి మొరపెట్టుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. తన కోరికను కరెన్సీ నోటుపై రాసి హుండీలో వేసిన ఈ ఘటన అనంతపురం జిల్లాలో వెలుగుచూసింది. హుండీ లెక్కింపు సందర్భంగా ఈ వింత కోరికను చూసి అధికారులు, భక్తులు నిర్ఘాంతపోయారు.వివరాల్లోకి వెళితే.. అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం పంపనూరులో ప్రసిద్ధి చెందిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ఉంది. తాజాగా ఆలయ అధికారులు హుండీ కానుకలను లెక్కించడం ప్రారంభించారు. ఈ క్రమంలో వారికి కొన్ని 20 రూపాయల నోట్లు కనిపించాయి. వాటిపై రాసి ఉన్న రాతలు చూసి ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఓ నోటుపై "స్వామీ.. మా అత్త వేధింపులు తట్టుకోలేకపోతున్నాను.. తొందరగా మా అత్త చనిపోయేలా చూడు" అని రాసి ఉండగా, మరో నోటుపై "స్వామీ.. మా అత్త త్వరగా చనిపోవాలి" అని రాసి ఉంది.ఈ విషయం బయటకు తెలియడంతో స్థానికంగా కలకలం రేగింది. అత్తగారి మరణాన్ని కోరుతూ ఓ కోడలు ఏకంగా దేవుడికే మొక్కుకోవడం



అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. కుటుంబంలో అత్త పెట్టే హింసలు, వేధింపులు ఏ స్థాయికి చేరితే ఓ కోడలు ఇంతటి తీవ్రమైన నిర్ణయం తీసుకుంటుందని పలువురు చర్చించుకుంటున్నారు. తన బాధను ఎవరికీ చెప్పుకోలేక, మానసిక ఒత్తిడితో ఆ మహిళ ఈ విధంగా దేవుడికి తన ఆవేదనను తెలియజేసి ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు. ఆలయాల హుండీలను ప్రజలు కేవలం కానుకలు సమర్పించడానికే కాకుండా తమ ఆవేదనలు, ఫిర్యాదులు, అభిప్రాయాలు తెలిపే వేదికగా కూడా వాడుకుంటున్న ఘటనలు ఇటీవల పెరుగుతున్నాయి. రెండు నెలల క్రితం జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో సౌకర్యాలు సరిగా లేవంటూ ఓ భక్తుడు రాసిన లేఖ హుండీలో లభించడం సంచలనం సృష్టించింది. అలాగే, గతేడాది అనంతపురం జిల్లాలోనే ఓ ఆలయంలో దొంగతనం చేసిన వ్యక్తులు, నెల రోజుల తర్వాత ఆ డబ్బును తిరిగి హుండీలో వేసి, క్షమించమంటూ ఓ లేఖను కూడా వదిలి వెళ్లారు.

నవ భారత నిర్మాణం జరగాల్సి ఉంది



మొదటిపేజీ తరువాయి - లక్షలాది మంది నిరుద్యోగులు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. యువతకు సరైన ఉపాధి అవకాశాలు దక్కాలంటే కేంద్ర ప్రభుత్వ విధానాల్లో స్పష్టమైన మార్పు రావాలి" అని చెప్పారు.రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, యువత సాధికారతతో కూడిన నవ భారత నిర్మాణం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం కేవలం కొద్దిమంది కార్పొరేట్ పెత్తందారుల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. సామాన్య ప్రజలు, రైతులు, కార్మికులు, నిరుద్యోగుల హక్కుల రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం క్షేత్రస్థాయిలో పోరాడుతుందని స్పష్టం చేశారు. దేశ ప్రజలకు మరింత సేవలందించేందుకు రాహుల్ గాంధీకి భగవంతుడు దీర్ఘాయుష్షును, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

వెంకటాపురం క్రాస్ రోడ్డు వద్ద 88.59 కేజీల గంజాయి స్వాధీనం

టాస్క్‌ఫోర్స్ మరియు అన్నపురెడ్డి పల్లి పోలీసులు చేపట్టిన

వాహన తనిఖీల్లో భారీగా 44.30 లక్షలు విలువైన గంజాయి స్వాధీనం.



చంద్రుగొండ ప్రతినిధి, జూన్ 19 (వార్త సంధ్య) :అన్నపురెడ్డి పల్లి మండలం వెంకటాపురం క్రాస్ రోడ్డు వద్ద టాస్క్‌ఫోర్స్ మరియు అన్నపురెడ్డి పల్లి పోలీసులు చేపట్టిన వాహన తనిఖీల్లో భారీగా 44.30 లక్షలు విలువైన 88.59 కేజీల గంజాయి స్వాధీనం, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని ఒక కారు, ఒక సెల్ఫోన్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపిన కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మీ, ఎస్సై విజయసింహారెడ్డి.


అక్రమ ఫీజుల దోపిడీపై ఉక్కుపాదం మోపాలి

ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి



భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 19 (వార్త సంధ్య) : ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు పెంచుతూ విద్యను వ్యాపారంగా మార్చుతున్నాయని, అలాంటి విద్యాసంస్థలపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)కి శుక్రవారం వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద నాగకృష్ణ మాట్లాడుతూ, కొత్తగూడెం మండల పరిధిలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అడ్డు అదుపు లేకుండా ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నాయని ఆరోపించారు. నర్సరీ విద్యార్థుల నుంచి రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు, పదో తరగతి విద్యార్థుల నుంచి రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను కూడా విద్యార్థులకే బలవంతంగా విక్రయిస్తూ తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్నారని విమర్శించారు. ఈ విధంగా విద్యను వ్యాపారంగా మార్చిన విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ఫీజుల కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్య అందని ద్రాక్షగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను కూడా ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. అనేక పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకుని పెచ్చులూడుతున్నాయని, మరుగుదొడ్లు సరిగా లేకపోవడం, తాగునీటి సౌకర్యం లేకపోవడం, ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొత్త విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో అడుగుపెట్టిన విద్యార్థులకు పాత సమస్యలే స్వాగతం పలుకుతున్నాయని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ నాయకులు వినీల్, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 19 (వార్త సంధ్య) : తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల డిగ్రీ కళాశాల, దమ్మపేటలో 2026-27 విద్యా సంవత్సరానికి వివిధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి స్పందన ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ నెల 21వ తేదీ నుంచి 31వ తేదీ వరకు డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. కళాశాలలో బీఎస్సీ (బీజెడ్‌సీ), ఎంపీసీఎస్, బీఏ, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీకాం జనరల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యమైన విద్య, వసతి, భోజన సౌకర్యాలతో పాటు విద్యార్థినుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు కళాశాలలో కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రవేశాలకు సంబంధించి మరిన్ని వివరాల కోసం 8790586772, 9704274212 నంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు. అర్హత కలిగిన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని ఆమె కోరారు.

విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి


జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి



భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 19 (వార్త సంధ్య) : విద్యార్థులు విద్యపై పూర్తి శ్రద్ధ కనబరిచి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, నేటి కష్టపడి చదువే రేపటి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. శుక్రవారం పాత పాల్వంచలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)ను ఆమె సందర్శించారు. కొత్త విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభమైన సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విమలాదేవి మాట్లాడుతూ, పాత పాల్వంచ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంతో మంది విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలను అధిరోహించారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ప్రస్తుత విద్యార్థులు కూడా క్రమశిక్షణ, పట్టుదలతో చదివి తమ కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు మంచి నడవడిక, విలువలు, సామాజిక బాధ్యతలను కూడా ఉపాధ్యాయులు బోధించాలని ఆమె కోరారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యకు కేంద్రాలుగా మారుతున్నాయని, అందుబాటులో ఉన్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జూన్ 21 నుండి గోదావరిఖని కూరగాయల మార్కెట్ హమాలీల సమ్మె

కూలీ రేట్లు పెంచని హోల్‌సేల్ వ్యాపారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి: ఎం.ఏ.గౌస్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, గోదావరిఖని, జూన్ 19 (వార్త సంధ్య) : గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీల కూలీ రేట్ల పెంపు విషయంలో హోల్‌సేల్ వ్యాపారులు లేబర్ అధికారుల ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారని, దీన్ని నిరసిస్తూ జూన్ 21 నుండి సమ్మెకు వెళ్తున్నామని కరీంనగర్ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్, గోదావరిఖని కూరగాయల మార్కెట్ అధ్యక్షులు ఎం.ఏ.గౌస్ తెలిపారు. శుక్రవారం ఉదయం 5 గంటలకు గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 20లోపు కూలీ రేట్లు పెంచాలని హోల్‌సేల్ వ్యాపారులకు ఇప్పటికే నోటీసు ఇచ్చామని తెలిపారు. డిమాండ్ నెరవేర్చకపోతే 21వ తేదీ నుండి నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు. గత 7 సంవత్సరాలుగా కూలీ రేట్ల పెంపు కోసం పోరాటాలు, ఆందోళనలు చేసినా వ్యాపారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. శ్రమ దోపిడీకి పాల్పడుతున్న హోల్‌సేల్ వ్యాపారులపై లేబర్ డిపార్ట్‌మెంట్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, జానీ మియా, గాలిపెల్లి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాంపురంలో అధ్వానంగా డ్రైనేజీ దుస్థితి

మురుగులోనే గ్రామ జీవనం..!

కాలువల్లో నిలిచిన మురుగు నీరు..

దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు

అంటువ్యాధుల భయం ఆందోళనలో గ్రామస్తులు

అధికారుల నిర్లక్ష్యం పై మండిపాటు





చంద్రుగొండ ప్రతినిధి జూన్ 19 (వార్త సంధ్య) :
చుంచుపల్లి మండలం రాంపురం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధ్వానంగా మారి గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీల్లో ఉన్న డ్రైనేజీ కాలువలు చెత్తాచెదారంతో నిండిపోవడంతో మురుగు నీరు సక్రమంగా వెళ్లక నిల్వ ఉండిపోతోంది. ఫలితంగా గ్రామంలో ఎక్కడ చూసినా దుర్వాసన వెదజల్లుతూ ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారింది. కాలువల్లో పేరుకుపోయిన మురుగు నీటి కారణంగా దోమలు, ఈగలు అధికంగా పెరిగి డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులు, సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సమస్య రోజురోజుకు తీవ్రమ వుతున్న ప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శి స్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. భారీ వర్షాలు కురిస్తే మురుగు నీరు ఇళ్ల పరిసరాల్లోకి చేరి ప్రజల జీవనాన్ని మరింత దుర్భరంగా మార్చే ప్రమాదం ఉందని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ కాలువలను శుభ్రపరచడంతో పాటు గ్రామంలో పారిశుద్ధ్య చర్యలను చేపట్టి ప్రజలకు ఉపశమనం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

చెంచు కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

అర్హులైన చెంచు కుటుంబాలకు ప్రత్యేక నిధులతో షెడ్ల నిర్మాణం పూర్తి

అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు జూలై 31 నాటికి పూర్తి చేయాలి

పారుపల్లి మండల పరిషత్ ప్రైమరీ స్కూల్లో కలెక్టర్ చేతుల

మీదుగా అడ్మిషన్లు తీసుకున్న విద్యార్థులు

తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

ధర్యాపూర్ మోడల్ స్కూల్ ఎదురుగా

ఉన్న ప్రభుత్వ భూమిని లెవెలింగ్ చేయాలి

పారుపల్లి చెంచు గూడెం, పాఠశాల, తహసీల్దార్ కార్యాలయం,

ధర్యాపూర్ మోడల్ స్కూల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్







పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూన్ 19 (వార్త సంధ్య) : సంచార జీవులైన చెంచు కుటుంబాలకు అవసరమైన అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో చెంచుల నివాస గృహాలను, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, ముత్తారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను, ధర్యాపూర్ మోడల్ స్కూల్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా పారుపల్లి గ్రామంలోని సంచార జీవులైన 15 చెంచు కుటుంబాల వారికి అవసరమైన ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, అర్హులైన వారికి పెన్షన్లు ఇటీవల కలెక్టర్ చెరువతో అధికారులు అందించారు. పారుపల్లి మండల పరిషత్ ప్రైమరీ స్కూల్లో కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు అడ్మిషన్లు అందించారు, అర్హులైన చెంచు కుటుంబాలకు కలెక్టర్ ప్రత్యేక నిధుల ద్వారా షెడ్ల నిర్మాణం పూర్తి చేశారు. చెంచు కుటుంబాల కోసం ఇప్పటికే నిర్మించిన 10 గృహాలను పరిశీలించిన కలెక్టర్, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి జూలై 31 నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముత్తారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ధర్యాపూర్ మోడల్ స్కూల్‌ను సందర్శించిన కలెక్టర్, పాఠశాల ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని లెవెలింగ్ చేసి విద్యా అవసరాలకు అనుగుణంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో సురేష్, ఏఈలు, డిఇలు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గార్లలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

దనియాకుల రామారావు ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహణ

కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ.. కాంగ్రెస్ శ్రేణుల సందడి



భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 19 (వార్త సంధ్య) : భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గార్ల మండల కేంద్రంలో శు క్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపించింది. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు సురపురెడ్డి వెంకటరెడ్డి, రావూరి వెంకటరామయ్య, మాజీ ఎంపీపీ వెంకటలాల్ సమక్షంలో దనియాకుల రామారావు భారీ కేక్‌ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. జై కాంగ్రెస్ నినాదాలతో పార్టీ కార్యాలయ ప్రాంగణం మారుమోగింది. ఈ సందర్భంగా దనియాకుల రామారావు మాట్లాడుతూ, దేశంలో ప్రేమ, సామరస్య సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు భారత్ జోడో యాత్ర ద్వారా విశేష కృషి చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. పేదలు, రైతులు, యువత, మైనారిటీల హక్కుల పరిరక్షణ కోసం పార్లమెంట్‌లోనూ, ప్రజాక్షేత్రంలోనూ నిరంతరం పోరాడుతున్న నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని పేర్కొన్నారు. దేశ ప్రజల ఆశయాలను నెరవేర్చగల నాయకత్వం రాహుల్ గాంధీదేనని, ఆయన నాయకత్వంలో దేశ భవిష్యత్తు మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గార్ల మండలంలోని ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండ రాము గౌడ్, గుగులోత్ శ్రీనివాస్, బాపణపల్లి సుందర్, జవ్వాజి శ్రీనివాస్, బాధావత్ ప్రసాద్, బద్దరం సర్పంచ్ రమేష్, పుల్లూరు సర్పంచ్ బాబురావు, కొనతం సత్యనారాయణ రెడ్డి, గదాల మోహన్ రెడ్డి, గోసు నగేష్, రవి నాయక్, చింతల శ్రీను, నవీన్ బాబు, వీరస్వామి తదితరులతో పాటు యువజన కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పాఠశాలలు ప్రారంభం...

యూనిఫాం దోపిడీ మొదలు !


వేలల్లో పలుకుతున్న స్కూల్ యూనిఫాంలు

విద్య పేరుతో తల్లిదండ్రులపై అదనపు భారం

స్కూల్ యూనిఫాంలు కూడా సిండికేట్ వ్యాపారమేనా?

పాఠశాలల బట్టల దుకాణాల కుమ్మక్కుతో సాగుతున్న దోపిడీ

నేటి వార్త సంధ్య లో ప్రత్యేక కథనం



భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 19 (వార్త సంధ్య) : వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో విద్యార్థులు కొత్త ఉత్సాహంతో తరగతి గదుల్లోకి అడుగుపెడుతుంటే, మరోవైపు తల్లిదండ్రులు మాత్రం స్కూల్ యూనిఫాంల ధరలు చూసి ఆందోళన చెందుతున్నారు. ఒకప్పుడు కొన్ని వందల రూపాయల్లో పూర్తయ్యే యూనిఫాం ఖర్చు, ఇప్పుడు వేల రూపాయలకు చేరుకోవడంతో సామాన్య కుటుంబాలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోంది. జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో యూనిఫాంల విక్రయాలు భారీ వ్యాపారంగా మారాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని విద్యాసంస్థలు నేరుగా తమ ప్రాంగణంలోనే యూనిఫాంలను విక్రయిస్తుండగా, మరికొన్ని స్కూళ్లు నిర్దిష్ట వస్త్ర దుకాణాలతో ఒప్పందాలు కుదుర్చుకుని తల్లిదండ్రులను అక్కడికే పంపిస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. మార్కెట్‌లో తక్కువ ధరలకు లభించే వస్త్రాలను ప్రత్యేక డిజైన్, ప్రత్యేక లోగో పేరుతో అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

యూనిఫాం తప్పనిసరి... కొనేది మాత్రం చెప్పిన చోటే !

చాలా పాఠశాలల్లో యూనిఫాం డిజైన్‌ను ప్రత్యేకంగా రూపొందించి, అది కేవలం ఒకే దుకాణంలో లభించేలా ఏర్పాటు చేస్తున్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు. దీంతో వారు ఇతర దుకాణాల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసే అవకాశం లేకుండా పోతోంది. కొన్ని చోట్ల రెండు జతల యూనిఫాంలకే రూ.3 వేల నుంచి రూ.6 వేల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం.

విద్య వ్యాపారమా..? సేవా? :

ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చేశాయనే విమర్శలు మళ్లీ తెరపైకి వస్తున్నాయి. అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, పుస్తకాల ఖర్చులు, ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలతో పాటు యూనిఫాంల పేరుతో కూడా భారీ మొత్తాలు వసూలు చేయడం తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తోంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం అప్పులు చేసి అయినా చదివించాలని భావించే కుటుంబాల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది.

ఫిర్యాదులు ఉన్నా చర్యలు శూన్యం :

ప్రతి ఏడాది యూనిఫాంల ధరలపై తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ సంబంధిత శాఖల నుంచి గట్టి చర్యలు కనిపించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలలు నిర్దిష్ట దుకాణాలను సూచించడం, అధిక ధరలకు విక్రయాలు జరపడం వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

సామాన్యుడి రక్తాన్ని పీలుస్తున్న విద్యా ఖర్చులు :

ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు, ఇళ్ల అద్దెలు, వైద్య ఖర్చులు పెరిగి సామాన్య కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అలాంటి సమయంలో పిల్లల విద్య పేరుతో యూనిఫాంలపై వేల రూపాయలు ఖర్చు చేయాల్సి రావడం తల్లిదండ్రులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తోంది. “చదువు కోసం ఖర్చు పెట్టడానికి సిద్ధమే కానీ, అవసరానికి మించిన దోపిడీని ఎలా భరించాలి?” అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వం జోక్యం చేసుకోవాలంటున్న తల్లిదండ్రులు :

యూనిఫాంల ధరలపై నియంత్రణ తీసుకురావాలని, పాఠశాలలు నిర్దిష్ట దుకాణాలను సూచించకుండా చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులు తమకు నచ్చిన దుకాణంలో యూనిఫాం కుట్టించుకునే స్వేచ్ఛ కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. విద్యను వ్యాపారంగా మార్చే ధోరణిపై ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
RNI TGTEL/25/A5065

నూనె గ్యాస్ లేకుండా వంటల పోటీలు
మేడ్చల్‌లో మహిళా మోర్చా వినూత్న కార్యక్రమం



వార్తా సంధ్య కూకట్‌పల్లి : ప్రస్తుత కాలంలో ఆరోగ్య పరిరక్షణ, సహజమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించేందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం చేపట్టారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సుపరిపాలన, వికసిత్ భారత్, జన కళ్యాణ్ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మేడ్చల్ జిల్లా మోతీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ప్రత్యేక వంటల పోటీలు నిర్వహించారు. రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి విజయ భవాని అధ్యక్షతన జరిగిన ఈ పోటీల్లో నూనె మరియు గ్యాస్ వినియోగం లేకుండా ఆరోగ్యకరమైన వంటలు తయారు చేయడం విశేషం. ఈ పోటీల్లో సుమారు 40 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డా. శిల్పా రెడ్డి, రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. మహిళల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కుటుంబ ఆరోగ్య పరిరక్షణలో మహిళల పాత్ర కీలకమని, మహిళా సాధికారతకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు గ్యాస్ అవసరం లేకుండా వంట చేసుకునే ఎలక్ట్రిక్ కుక్కర్లు, రైస్ కుక్కర్లు, కెటిల్స్‌ను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ మాజీ కన్వీనర్ శ్రీకర్ రావు, మోతీ నగర్ డివిజన్ అధ్యక్షులు ఎర్ర స్వామి, బీజేపీ సీనియర్ నాయకులు శోభారాజన్, నాగరాజు, సద్గుణ రెడ్డి, అంజిరెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును
కలిసిన బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు



వార్తా సంధ్య కూకట్‌పల్లి : సమీప బంధువుల వివాహ వేడుకలో పాల్గొనేందుకు వివేకానంద నగర్ కాలనీకి విచ్చేసిన భారత మాజీ ఉపరాష్ట్రపతి, పద్మవిభూషణ్ గ్రహీత ముప్పవరపు వెంకయ్య నాయుడు ని రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు కి పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలు ప్రస్తుత సామాజిక, రాజకీయ అంశాలపై కొద్దిసేపు ఆత్మీయంగా చర్చించారు. దేశ సేవలో వెంకయ్య నాయుడు అందించిన విశిష్ట సేవలను, ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రత్యేకంగా కొనియాడారు. ప్రజా జీవితంలో ఆయన చూపిన మార్గదర్శకత్వం, విలువలతో కూడిన రాజకీయం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉషముళ్ళపూడి కమాన్ గాజులరామరం
100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనుల పరిశీలన



వార్తా సంధ్య కూకట్‌పల్లి : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి ఎల్లమ్మబండ మీదుగా గాజులరామరం వరకు చేపడుతున్న 100 ఫీట్ల ప్రధాన రహదారి విస్తరణ, డ్రైనేజ్ నిర్మాణ పనులను డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వెళ్లే మార్గంలో నిత్యం తీవ్ర ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగానే 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో గతంలోనే అధికారులతో సమీక్షించి, పక్కా ప్రణాళికతో పనులు ప్రారంభించామన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా మధ్యలో ఉన్న బండరాళ్లు, అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు, విద్యుత్ స్తంభాల తొలగింపుతో పాటు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల పనులు శరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలతో ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. ఈ పనులు పూర్తయితే ఆల్విన్ కాలనీ, శంషిగూడ ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తొలిగి, సుఖవంతమైన రవాణా సౌకర్యం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, సి. హెచ్. భాస్కర్, షౌకత్ ఆలీ మున్నా, రాందాస్ గౌడ్, మల్లేష్, అరుణ, యాదగిరి, రవీందర్, మహేష్, ఖలీమ్, నాగరాజు, గౌస్, బాలు, అలీమ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



వార్తా సంధ్య కూకట్‌పల్లి: భారత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (శ్రీ హేమ దుర్గా భవన్) లో శుక్రవారం అత్యంత ఘనంగా జరిగాయి. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అధ్యక్షతన, ఏ అండ్ బి బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి. నాగిరెడ్డి, తూము వేణు ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత సాధికారత కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషి, ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిబద్ధత ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, రాహుల్ గాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మైనారిటీ, ఎస్ సి, బి సి సెల్స్ మరియు సేవాదళ్, సోషల్ మీడియా విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

చంద్రుగొండలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



చంద్రుగొండ ప్రతినిధి, జూన్ 19 (వార్త సంధ్య): చంద్రుగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సూచన మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లమోతు వెంకట రమణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నల్లమోతు వెంకట రమణ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ అనేక సవాళ్లు, పరాజయాలు, వ్యక్తిగత విమర్శలను ఎదుర్కొంటూ పరిణతి చెందిన నాయకుడిగా ఎదిగారని అన్నారు. దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని ప్రజలకు మరింత చేరు వయ్యారని పేర్కొన్నారు. దేశ సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని ఆయన కొనియాడారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో పోకలగూడెం సర్పంచ్ గూగులోత్ బాబు, ఇంజం అప్పారావు, ఉప్పతల ఏడుకొండలు, నున్నా వెంకటేశ్వర్లు, జిల్లా దిశ కమిటీ సభ్యుడు బొర్రా సురేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నంశెట్టి మహేష్, సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ, మహిళా అధ్యక్షురాలు బడుగు కృష్ణ వేణి, మండల నాయకులు బడుగు శంకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చాపలమడుగు రాములు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అన్వర్ హుస్సేన్, వార్డు సభ్యులు బుంగ శ్రీనివాసరావు, ఇమ్రాన్ పాషా, వేముల కోటి, కళ్యాణ్ శంకర్, బడుగు వెంకటేశ్వర్లు, చాపలమడుగు మనోహర్, నాగుల్ మీరా, వాసం శ్రీను, వెంకటేశ్వర్లు, మల్లం కృష్ణయ్య, రావికంపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు భోగిబోయిన కోటేశ్వరరావు, కడియాల పుల్లయ్య, బడుగు రాములు, చాపలమడుగు ప్రసాద్, దాసరి రామారావు, బేతి రాములు, ఇనుముల సైదులు, రాజు, సయ్యద్ గోర్మియా, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

మంథనిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

మంథని, జూన్ 19 (వార్త సంధ్య) : మంథని అంబేద్కర్ చౌరస్తాలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, యువతకు స్ఫూర్తిదాయక నాయకుడు, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే ప్రజానాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం వారి జన్మదినం సందర్భంగా మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వారి యొక్క జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు శశిభూషణ్ కాచే, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల ప్రవీణ్, గోపాల్ పూర్ మాజీ సర్పంచ్ గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రు రాజమల్లు మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మరియు లోక్సభలో ప్రతిపక్ష నాయకుడని ఆయన స్వరతంత్య భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ మునిమనవడు అని అన్నారు. దివంగత ప్రధానాలు ఇందిరా గాంధీ మనవడు మరియు రాజీవ్



గాంధీ కుమారుడని ఆయన ప్రారంభ జీవితం మరియు విద్య రాహుల్ గాంధీ 1970 జూన్ 19న న్యూఢిల్లీలో జన్మించారు అని అన్నారు. 2004 లో కాంగ్రెస్ పార్టీ తరపున ఉత్తరప్రదేశ్లోని ఆమెతి అనే నియోజకవర్గం నుంచి పోటీ చేసి రాజకీయాల్లోకి ప్రవేశించారు, 2007లో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా బాధితులు చేపట్టారని 2017 నుండి 2019 వరకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు అని అన్నారు. ప్రస్తుతం ఆయన ఉత్తరప్రదేశ్ లోని రాయిబరేలి నియోజవర్గం నుండి పార్లమెంట్ సభ్యుడిగా ఎంపీ ప్రాతినిధ్యం వహిస్తున్నారని, జోన్ 2024 నుండి లోక్సభలో ప్రతిపక్ష నేతగా కొనసాగుతున్నారని, రాజకీయ ప్రయాణం మరియు మైలురాళ్ళు, 2022 మరియు 2023 మధ్యకాలంలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ఆయన చేపట్టిన "భారత్ జోడో యాత్ర" దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు అని అన్నారు. రాహుల్ గాంధీ ప్రజలతో నేరుగా మమేకఅయ్యేందుకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు ఈ యాత్ర ఎంతో దోహద పడిందని అన్నారు, ఆ తర్వాత మణిపూర్ నుండి ముంబై వరకు "భారత్ జోడో న్యాయ యాత్ర" చేపట్టారని అన్నారు. వారి కుటుంబం త్యాగాల కుటుంబం. ఇందాక చాలా మంది పెద్దలు వారి కుటుంబం గురించి చెప్పినట్లుగా, వారి కుటుంబం ఏ విధంగా త్యాగాల కుటుంబమో, ఈ ప్రాంతంలో మనందరి ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తోంది, శ్రీధర్ బాబు సంక్షేమం ఒకవైపు, అభివృద్ధి ఒకవైపు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లాలనే ఆకాంక్షతో పని చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులను కుటుంబ సభ్యులుగా భావించి సేవలందించాలి

పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూన్ 19 (వార్త సంధ్య) : రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,వార్షిక తనిఖీలలో భాగంగా పెద్దపల్లి జోన్ మహిళా పోలీస్ స్టేషన్‌ను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న డీసీపీకి స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం డీసీపీ పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించారు. ముఖ్యంగా రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో ఎలా వ్యవహరిస్తున్నారు, వారి సమస్యలను ఎలా స్వీకరిస్తున్నారు, ఫిర్యాదుల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారికి ఆత్మీయత కలిగేలా, కుటుంబ సభ్యులుగా భావించి మర్యాదపూర్వకంగా సేవలందించాలని సూచించారు. అనంతరం రిసెప్షన్ రికార్డులతో పాటు ఇతర స్టేషన్ రికార్డులను పరిశీలించి, వాటి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.



ఫిర్యాదు నమోదు నుంచి చార్జ్‌షీట్ దాఖలు వరకు ప్రతి అంశాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. నిర్ణీత గడువులోగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మహిళలకు సంబంధించిన కేసుల వివరాలను తెలుసుకుని, వాటి దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. మహిళా బాధితులకు న్యాయం జరిగేలా కేసుల విచారణను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారి సమస్యలను ఓపికగా విని, ఇరు కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి సమస్యకు పరిష్కారం చూపుతామని భరోసా కల్పించాలని అన్నారు. మహిళా పోలీస్ స్టేషన్



పరిధిలో నమోదయ్యే కుటుంబ కలహాలకు సంబంధించిన కేసులు, కౌన్సెలింగ్‌కు వచ్చే కేసులలో భార్యాభర్తల మధ్య విభేదాలు ఉన్నట్లయితే, విడిపోవడం వల్ల కలిగే అనర్థాలను వారికి వివరించాలని సూచించారు. సర్దుకుపోతేనే సంసారం సాఫీగా సాగుతుందని, చిన్న చిన్న సమస్యలకే తొందరపడి విడిపోవద్దని, కోర్టుల చుట్టూ తిరుగుతూ అన్ని విధాలా నష్టపోతున్న విషయాన్ని వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. భార్యాభర్తలిద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకుంటే జీవితం సుఖమయంగా ఉంటుందని, కౌన్సెలింగ్ ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ తనిఖీలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు, మహిళా ఎస్ఐ రాజమణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీ భవన్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

సేవాదళ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ రక్తదాన శిబిరం నిర్వహణ

దేశ ఐక్యత, సామాజిక న్యాయం కోసం

రాహుల్ పోరాటం స్ఫూర్తిదాయకం : మిద్దెల జితేందర్

భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 19 (వార్త సంధ్య) : హైదరాబాద్‌లోని గాంధీ భవన్ (ఇందిరా భవన్) ప్రాంగణం శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులతో కళకళలాడింది. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన సేవాదళ్ నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సేవాదళ్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో మిద్దెల జితేందర్ మాట్లాడుతూ, దేశంలో రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కాపాడటం, సామాజిక న్యాయం సాధన, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్నారని పేర్కొన్నారు. దేశ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర దేశ రాజకీయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. 2022 సెప్టెంబర్ 7న కన్యాకుమారి



నుంచి ప్రారంభమైన ఈ యాత్ర 2023 జనవరి 30న శ్రీ నగర్‌లో ముగిసిందని, సుమారు 4,080 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి కోట్లాది మంది ప్రజలతో మమేకమయ్యారని గుర్తుచేశారు. అదేవిధంగా భారత్ జోడో న్యాయ యాత్ర ద్వారా దేశవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం గళం విప్పారని, యువత, రైతులు, కార్మికులు, మహిళలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీల సమస్యలను దేశ దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, కులగణన, బీసీ–ఎస్సీ–ఎస్టీ–మైనారిటీల హక్కులు, యువతకు ఉద్యోగ అవకాశాలు, రైతుల సంక్షేమం, మహిళా సాధికారత, విద్యా–వైద్య హక్కులు, ప్రజాస్వామ్య సంస్థల స్వతంత్రత, దేశ ఐక్యత మరియు సోదరభావం వంటి అంశాలపై నిరంతరం పోరాటం చేస్తున్న ప్రజానాయకుడని కొనియాడారు. రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని గాంధీ భవన్‌లో టీపీసీసీ మెడికల్ అండ్ డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ రాజీవ్ అధ్యక్షతన రక్తదాన శిబిరం నిర్వహించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా సేవాదళ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతిరెడ్డి శకుంతల రెడ్డి రక్తదానం చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాకు చెందిన కంతి రేణుక తదితరులు కూడా రక్తదానం చేసి సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ ప్రజల కోసం ఆరోగ్యవంతంగా, దీర్ఘాయుష్షుతో మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక సమానత్వం, దేశ సమగ్ర అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సేవాదళ్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, మహిళా కార్యకర్తలు, సేవాదళ్ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శాస్త్ర చికిత్సలు

- వైద్య బృందాన్ని అభినందించిన సూపరిండెంట్ డాక్టర్ కే.శ్రీధర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూన్ 19 (వార్త సంధ్య) : పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలానికి చెందిన 30 సంవత్సరాల మహిళ గత ఐదు నెలలుగా తీవ్రమైన రక్తస్రావం మరియు కడుపునొప్పితో బాధపడుతూ కొద్ది రోజుల క్రితం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆశ్రయించారు. వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో గర్భాశయం లోపలి భాగంలో గడ్డ (పాలిప్) ఉన్నట్లు నిర్ధారణ అయింది. దీంతో శుక్రవారం వైద్యుల బృందం ఎండోస్కోపిక్ విధానంలో పాలిపెక్టమీ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి పాలిప్‌ను తొలగించారు. వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన 45 సంవత్సరాల ఒక వ్యక్తి తీవ్రమైన కడుపునొప్పితో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆశ్రయించారు. వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో పిత్తాశయంలో రాళ్లు (గాల్ బ్లేడ్డర్ స్టోన్స్) ఉన్నట్లు నిర్ధారణ అయింది. దీంతో ఈరోజు శస్త్రచికిత్స నిపుణుల బృందం లాపరోస్కోపిక్ కోలెసిస్టెక్టమీ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి పిత్తాశయాన్ని తొలగించారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన 23 సంవత్సరాల మహిళ మొదటి కాన్పు సమయంలో తీవ్రమైన గుండె సంబంధిత సమస్య (గుండె కొట్టుకునే సామర్థ్యం తక్కువ కలదు)తో ప్రాణాపాయ స్థితిలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి వచ్చారు. అప్పటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్ సూచనల మేరకు డాక్టర్ శ్రీధర్ స్వయంగా సుమారు 15 రోజుల పాటు కష్టపడి ప్రత్యేక చికిత్స అందించి ఆమె ను కాపాడారు. అనంతరం మహిళ రెండవ గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుంటూ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఇక్కడి వైద్యుల



సూచనల మేరకు ముందు నుంచే గుండెకు సంబంధించిన ప్రత్యేక పరీక్షలు చేసుకున్నారు . ఈ క్రమంలో ఈరోజు వైద్య బృందం అత్యంత అప్రమత్తతతో శస్త్రచికిత్స నిర్వహించి రెండవ కాన్పును విజయవంతంగా చేశారు. ప్రస్తుతం తల్లి, శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన 45 సంవత్సరాల మహిళ తీవ్ర ఊబకాయం (సుమారు 95 కిలోల బరువు) మరియు తీవ్రమైన కడుపునొప్పితో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆశ్రయించారు. వైద్యుల పరీక్షల్లో గర్భాశయానికి సంబంధించిన సమస్య ఉన్నట్లు గుర్తించి, ఈరోజు వైద్య బృందం హిస్టరెక్టమీ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. మరోవైపు, ధర్మారం మండలానికి చెందిన 85 సంవత్సరాల వృద్ధ మహిళ పడిపోవడంతో ఎడమ తుంటి ఎముక భాగంలో ఫ్రాక్చర్ నెక్ ఆఫ్ ఫీమర్ సమస్యతో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి చేరుకున్నారు. ఆర్థోపెడిక్ వైద్యుల బృందం ఆమెకు బైపోలార్ హెమి ఆర్థోప్లాస్టీ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. వృద్ధాప్యంలోనూ



క్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా ఆమె తిరిగి నడిచే అవకాశం కల్పించామని వైద్యులు తెలిపారు. ఈ సర్జరీ లలో పాల్గొన్న వైద్యుల బృందం డాక్టర్ అమర సింహ రెడ్డి, లాప్రోస్కోప్ సర్జన్; డాక్టర్ రాము జనరల్ సర్జన్; డాక్టర్ కుమార్ గౌడ్, డాక్టర్ మేఘన, డాక్టర్ వినయ్ ఆర్థోపెడిక్ సర్జన్స్, డాక్టర్ అనసూయ, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రవళిక, గైనకాలజిస్ట్ వైద్యులు; డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కృష్ణవేణి మరియు డాక్టర్ భవాని అనేస్తేషియా వైద్యులు. ఈ ఐదు సర్జరీలు చేసిన వైద్య బృందాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

పోతారం లో గాలివానకు విరిగిన చెట్టు

బర్రెకు తీవ్ర గాయాలు, నడుము విరగడంతో యజమాని ఆవేదన



ముత్తారం, జూన్ 19 (వార్త సంధ్య) : ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో శుక్రవారం గాలివాన బీభత్సం సృష్టించింది. ఈదురుగాలుల ధాటికి ఒక్కసారిగా చెట్టు విరిగి పడటంతో, బత్తుల ఓదెలు అనే రైతుకు చెందిన పాడి పశువుపై పడటంతో అది తీవ్రంగా గాయపడింది. పోతారం గ్రామానికి చెందిన బత్తుల ఓదెలు తన బర్రెను సమీపంలోని ప్రాంతంలో మేతకు వదిలిపెట్టారు. అదే సమయంలో అకస్మాత్తుగా వీచిన బలమైన గాలివానకు సమీపంలో ఉన్న చెట్టు విరిగి నేరుగా బర్రెపై పడింది. ఈ ప్రమాదంలో బర్రె నడుము భాగం విరిగి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన ఓదెలు స్థానికుల సహాయంతో బర్రెను రక్షించే ప్రయత్నం చేశారు. పాడి పశువుపైనే ఆధారపడి జీవిస్తున్న తనకు ఈ ప్రమాదం జరగడంతో ఓదెలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న ఒక్క ఆధారాన్ని కోల్పోయే పరిస్థితి రావడంతో ప్రభుత్వం తమను ఆదుకోవాలని, నష్టపోయిన తమను ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నారు.

గంగాపురి ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు ఉచితంగా పుస్తకాల పంపిణీ



మంథని, జూన్ 19 (వార్త సంధ్య) : మంథని మున్సిపల్ పరిధి లోని గంగాపురి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పిల్లలకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు స్వరూప మాట్లాడుతూ వేసవికాలం సెలవులు అనంతరం పాఠశాల ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా ఉచితంగా పిల్లల కొరకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో వారిని చేర్పించాలని ఆమె కోరారు. అలాగే పిల్లలకు ప్రభుత్వం ఉచిత భోజన సౌకర్యాన్ని కూడా కల్పించినట్లు ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మంథని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మోసం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, నాలుగో వార్డ్ కౌన్సిలర్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

RNI TGTEL/25/A5065

vaartha sandhya

వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు

ఎర్రగడ్డ డివిజన్ హేమావతి నగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు..



హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 19 : ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరి ష్కారమే లక్ష్యంగా నిరంతరం పోరాడుతున్న నాయ కుడు రాహుల్ గాంధీ యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తున్నారు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

విద్యా ప్రమాణాల పెంపులో రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచిన పెద్దపల్లి జిల్లాకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు విశిష్ట సన్మానం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూన్ 19 (వార్త సంధ్య) : విద్యా ప్రమాణాల పెంపులో పెద్దపల్లి జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపినందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా విద్యాశాఖ అధికారులకు విశిష్ట గౌరవం లభించింది. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ , ముఖ్యమంత్రి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ను సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. విద్యా రంగంలో నాణ్యతాభివృద్ధి, విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల, పాఠశాలల సమర్థ నిర్వహణలో పెద్దపల్లి జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలిపినందుకు ఈ గుర్తింపు లభించింది. వేలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది సమక్షంలో ఈ సత్కార కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా విద్యా వ్యవస్థ అభివృద్ధికి కృషి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యా రంగ భాగస్వాములు మరియు సిబ్బంది అందరికీ జిల్లా యంత్రాంగం అభినందనలు తెలియజేసింది. జిల్లా విద్యా రంగ అభివృద్ధికి అందరూ సమష్టిగా కృషి చేయడం వల్లే ఈ గౌరవం సాధ్యమైందని, భవిష్యత్తులో కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం త్వరగా అందజేయాలి : జారే ఆదినారాయణ



చంద్రుగొండ ప్రతినిధి, జూన్ 19 (వార్త సంధ్య) : అశ్వారావుపేట నియోజక వర్గ ఎమ్మెల్యే జారే ఆది నారాయణ శుక్రవారం హైదరాబాద్ సచి వాలయం లోని ముఖ్యమంత్రి సహాయ నిధి విభాగాన్ని సంద ర్శించారు. తన నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన అనారోగ్య బాధితులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం ఆర్థిక సహాయం కోసం సమర్పించిన బిల్లులను సంబంధిత అధికారులకు అందజేశారు. మొత్తం 210 మంది బాధితులకు సంబంధించిన వైద్య బిల్లులను అధికారులకు అందజేసిన ఆయన, బాధిత కుటుంబాలకు త్వరితగతిన ఆర్థిక సహాయం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య సమస్యల కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వారికి సకాలంలో లబ్ధి చేకూరేలా నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఖరీదైన శస్త్రచికిత్సలు కూడా ఎల్‌వోసీ (ౘా.ౘా.జ) ద్వారా ఉచితంగా అందేలా చర్యలు తీసు కుంటున్నామని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం, ఆర్థిక భారం తగ్గించడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం



హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 19. : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విజ్ఞప్తుల పట్ల కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వ్యక్తమయింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగంగా అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్), గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్,రైల్వే డివిజన్ ఏర్పాట్ల ఆవశ్యకత గురించి ఎంపీ రవిచంద్ర పార్లమెంట్ జీరో అవర్ లో ప్రస్తావించడం జరిగింది.అదేవిధంగా వీటి ఏర్పాటుకు సంబంధించి సమగ్రమైన సమాచారంతో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, పౌర విమానయాన, రైల్వే శాఖల మంత్రులకు ఎంపీ రవిచంద్ర వినతిపత్రాలు అందజేశారు.ఈ విజ్ఞప్తులను పరిశీలించిన ఆ యా మంత్రిత్వ శాఖలు సానుకూలత వ్యక్తంచేస్తూ శుక్రవారం ఎంపీ వద్దిరాజుకు ప్రత్యుత్తరం ఇచ్చాయి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పారిశ్రామిక,ఇంధన, లాజిస్టిక్స్ కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ఎంపీ రవిచంద్ర సూచనలు,సలహాలను గుర్తించడం జరిగిందని ఆ యా మంత్రిత్వ శాఖలు లేఖలో పేర్కొన్నాయి.దేశ ఇంధన అవసరాలకు సరిపడే బొగ్గును సింగరేణి సంస్థనే సమకూర్చుతున్నదని, దీనికి కొత్తగూడెం ప్రధాన కేంద్రం అని,దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి భద్రాచలం క్షేత్రంలోనే కొలువైన్నారని, దక్షిణ గంగా పిలుచుకునే గోదావరి ఈ జిల్లా గుండా ప్రవహిస్తున్నదని ఎంపీ రవిచంద్ర తన వినతిపత్రంలో పేర్కొన్నారు.అదేవిధంగా 1932లో కొత్తగూడెంలో (భద్రాచలం రోడ్) రైల్వే స్టేషన్ ప్రారంభించబడిందని,దీని శతాబ్ది ఉత్సవాల సందర్భంగా డివిజన్ కేంద్రంగా ప్రకటిస్తూ ఈ మార్గాన్ని భద్రాచలం మీదుగా బస్తర్ (ఛత్తీస్ ఘడ్),మల్కాన్ గిరి (ఒరిస్సా)వరకు పొడగిస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలతో పాటు 4 రాష్ట్రాలకు ఈ జిల్లా ప్రధాన కూడలిగా మారి గొప్పగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.రైల్వే డివిజన్, ఎయిమ్స్, గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని మంజూరు చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు రాజ్యసభ జీరో అవర్ లో ప్రస్తావించిన,వినతిపత్రాలలో పేర్కొన్న అంశాలను పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం సానుకూలత వ్యక్తపరుస్తూ ఆయనకు లిఖితపూర్వకంగా బదులిచ్చింది.ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్,ఐటీ శాఖల సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు లేఖ రాశారు.

హలో మాల చలో మెదక్ కరపత్రం ఆవిష్కరణ

జూన్ 28న మాలల మహా సభ రోస్టర్ విధానాన్ని పునర్ సమీక్షించాలి

మాలల మహాసభను విజయవంతం చేయాలి

తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ మంత్రి నర్సింహయ్య



హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 19 : తెలంగాణ మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశం స్థానిక తెలంగాణ మాల మహానాడు మహబూబ్నగర్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ మంత్రి నర్సింహయ్య హలో మాల చలో మెదక్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణ అమలు తర్వాత రోస్టర్ విధానంలో మాలలకు జరుగుతున్న అన్యాయంపై జూన్ 28న జరిగే మాలల మహా సభకు పెద్ద ఎత్తున మాలలు, మాల ఉపకులాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ మంత్రి నర్సింహయ్య మాట్లాడుతూ మాలల హక్కులను సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ పిలుపుమేరకు మెదక్ లో జరిగే మాలల మహా సభ ద్వారా గుణపాఠం చెప్పాలన్నారు.ఎస్సీ వర్గీకరణ అమలు తర్వాత రాష్ట్రంలో మాల, మాల ఉపకులాల జనాభా నిష్పత్తికి తగిన ప్రాతినిధ్యం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్గీకరణ కారణంగా ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాలలో మాల వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుతం అమలులో ఉన్న రోస్టర్ విధానం వల్ల మాల, మాల ఉపకులాలకు ఉద్యోగ అవకాశాలు పూర్తిగా తగ్గిపోతున్నాయని పేర్కొన్నారు. అనేక ప్రభుత్వ నియామక నోటిఫికేషన్లలో మాల వర్గాలకు ఒక్క పోస్టు కూడా దక్కని పరిస్థితి నెలకొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాల సూత్రం దెబ్బతింటోందని తెలిపారు. అదేవిధంగా విద్యా రంగంలో కూడా మాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఉన్నత విద్యలో అడ్మిషన్లు, రిజర్వేషన్ అవకాశాలు తగ్గిపోవడం వల్ల పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని పేర్కొన్నారు. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన మాల వర్గాలకు ఇది మరింత నష్టాన్ని కలిగిస్తోందని తెలిపారు. అందువల్ల ప్రస్తుత రోస్టర్ విధానాన్ని పునఃసమీక్షించి, మాల మరియు మాల ఉపకులాలకు వారి జనాభా, సామాజిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ ఏనుపోతుల కర్ణ, రాష్ట్ర కార్యదర్శి కంచిమి గోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డబ్బా రాములు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంత్రి చెన్నకేశవులు, ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంగి చలపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి కాద వెంకటేష్,జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల శ్యాంసుందర్, పట్టణ అధ్యక్షులు సాతర్ల శివకుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

మన వనరులే మన పెట్టుబడి

సంపద సృష్టి దిశగా అడుగులు

పొరుగు రాష్ట్రాలకు ఇసుక ఎగుమతిపై అధ్యయనం

పీపీపీ మోడల్‌లో పర్యాటక ఆస్తుల అభివృద్ధి

టెంపుల్, ఎకో, హెల్త్ టూరిజంపై దూకుడు

వీకెండ్స్‌లో హెలికాప్టర్ పర్యటకానికి ప్రణాళికలు

పర్యాటకం, రిజిస్ట్రేషన్లపై ప్రత్యేక దృష్టి.

ఖజానాకు ఆదాయమే లక్ష్యం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 19 : ప్రభుత్వానికి ఆదాయ వనరులు తీసుకువచ్చే రంగాలపై పూర్తిగా దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. మన వనరులే మన పెట్టుబడి అని ఆయన అన్నారు. శుక్రవారం నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణపై మంత్రివర్గ ఉప సంఘం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలోరి పర్యాటక సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పర్యాటక కేంద్రాల్లోని ప్రభుత్వ భూములు, స్థలాలను సమర్థవంతంగా వినియోగించి ఖజానాకు ఆదాయాన్ని తీసుకురావాలని ఆయన సూచించారు. గోవా, కేరళ వంటి రాష్ట్రాలు పర్యాటకాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటున్నాయని చెప్పారు. ఆయా రాష్ట్రాల్లో ప్రజలకు ఉపాధిని కల్పించడమే కాకుండా జీడీపీ పెరుగుదలకు టూరిజం ఉపయోగపడుతోందని చెప్పారు. మన రాష్ట్రంలోనూ టూరిజాన్ని అలగే అభివృద్ధి చేయాలని అధికారులకు ఆయన సూచించారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, హెల్త్ టూరిజం రంగాల్లో మరింత దూకుడుగా ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. వారాంతాల్లో హెలీకాప్టర్ టూరిజాన్ని పెంచేలా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్ లో పర్యటకాన్ని అభివృద్ధి చేసే ప్రాజెక్టులు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో టూరిజం ఆస్తులు పూర్తి స్థాయిలో వినియోగంలో లేవన్నారు. వాటిని పీపీపీ మోడల్లో అభివృద్ధి చేసి సంపద సృష్టించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచనలు చేశారు. ఆదాయ సమీకరణలో పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు, అభివృద్ధి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధి లక్ష్యాల సాధనలో పర్యాటకం కీలక పాత్ర పోషిస్తుందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఏకో టూరిజం, హెల్త్ టూరిజం, టెంపుల్ టూరిజంలో అవకాశాలను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. పీపీపీ ఆధారిత సమగ్ర పర్యాటక అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి కేబినెట్ ముందుంచాలని ఆదేశించారు. అందుకు సంబంధించిన విధానపరమైన అంశాలను కేబినెట్ ముందుంచాలని ఆయన అధికారులను ఆదేశించారు. లోయర్ మానేరు, అప్పర్ మానేరు, మేడిగడ్డ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పూడికతీత పనులపై కేబినెట్ సబ్ కమిటీ సమీక్ష చేసింది. చట్టపరమైన నిబంధనలు పాటించే క్రషర్లకు అనుమతులు ఇవ్వాలని సబ్ కమిటీ అభిప్రాయపడింది. లోయర్ మానేరు, అప్పర్ మానేరు, మేడిగడ్డ తదితర ప్రాంతాల్లో పూడికతీత పనులపై కేబినెట్ పబ్ కమిటీ సమీక్ష చేసింది. చరంగా నిబంధనలు పాటించే క్రషర్ల నిర్వాహకులకు అనుమతులు ఇవ్వాలని సబ్ కమిటీ సూత్రప్రాయంగా నిర్ణయించింది. నది ఇసుకతో పోలిస్తే రోబో శాండ్ తక్కువ ధరకు లభిస్తోందని సబ్ కమిటీ గుర్తించింది.ఇరుగు పొరుగు రాష్ట్రాలకు ఇసుకను ఎగుమతి చేయడంపై సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని అధికారులు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా స్లాబ్ అధారిత భూముల విలువ సవరణ వల్ల మెరుగైన ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. రవాణాశాఖకు సం బంధించి ఆదాయం... వసూళ్లు పెంచేలా తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్ సబ కమిటీ సకమీక్ష చేసింది. అందులో భాగంగా బీహెచ్ సిరీస్ రిజిస్ట్రేషన్ల విషయంలో పన్నులపై రాష్ట్ర అధికారాన్ని సమర్థిస్తూ కేరళకు అనుకూలంగా కోర్టు తీర్పు వచ్చినట్లు సబ్ కమిటీ గుర్తించింది. భారత్ సిరీస్ రిజిస్ట్రేషన్లపై చట్టపరమైన, విధానపరంగా తీసు కోవల్సిన అంశాలపై సబ్ కమిటీ చర్చించింది. బీహెచ్ సిరీస్ పన్నుల అంశంపై చర్చించేందుకు దక్షిణాది రాష్ట్రాల రవాణా మంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధి కారులను ఆదేశించారు. పరిశ్రమల శాఖకు సంబంధించి పారి శ్రామిక భూముల క్రమబద్ధీకరణ కార్యక్రమాల ద్వారా ఆదాయ సమీక రణను సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక, తెలంగాణ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్-ఎండీ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ స్పెషల్ సెక్రెటరీ రాజీవ్ గాంధీ హనుమంతు, ట్రాన్స్ పోర్ట్ కమిషన్ ఇళాంభర్తి, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్. శ్రీధర్, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వాణి ప్రసాద్, ఇండస్ట్రీస్ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, స్పెషల్ సెక్రెటరీ కృష్ణ ఆదిత్య, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్ తదతరులు పాల్గొన్నారు.

అధ్యయనం, ఐక్యత, పోరాటం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ



హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 19. ; సమస్యలతో స్వాగతం పలికిన విద్యా సంవత్సరంఈరోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణలు వెల్లడించడం కోసం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మాదం తిరుపతి, తాటికొండ రవి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం అయినా విద్యార్థుల భవిష్యత్తు విద్యా వ్యవస్థ మారుతుదని తల్లిదండ్రులు, విద్యార్థులు ఆసక్తికరంగా ఎదురు చూశారు. కానీ ఈ విద్యా సంవత్సరం కూడా సమస్యల సుడిగుండంలో మరింత పేరుకుపోయిన ప్రభుత్వ విద్యా వ్యవస్థను చూసి తల్లిదండ్రులు ఆవేదనకు గురవుతున్నారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూల్ ల పేరుతో వేలకోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ వృధా చేస్తుంది. ఇక్కడ కూడా అనేక సమస్యలు ఉన్నాయి. కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం, టీచర్ల, వర్కర్ల కొరత భవనాలు సరిపోకపోవడం నాసిరకమైన ఫుడ్ అందించడం ఇలా అనేక సమస్యలు ఉన్నాయి. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం గొప్ప మాటలు చెప్పు 100 పాఠశాలలను ప్రారంభించారు. మరి మిగతా విద్యార్థుల పరిస్థితి ఏంటి? వారి గురించి కూడా ఆలోచించే పరిస్థితి ప్రభుత్వానికి లేదు అందుకే ప్రభుత్వ విద్యా సంస్థలను మూసివేయాలని ఆలోచనలో భాగంగా కొత్త ఆలోచనలు ముందుకు వస్తున్నాయి. గత నాలుగున్నర సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ సుమారుగా పదివేల కోట్లకు పైగా ఉంది. దాన్ని విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ప్రైవేట్ యాజమాన్యం మరోపక్క తల్లిదండ్రుల విద్యార్థుల రక్తాలను తాగుతున్నారు. ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని వేధింపులకు గురి చేస్తున్నారు. ప్రభుత్వ హాస్టల్లో గురుకులాలు నేటికీ అద్దభవనంలోనే కొనసాగుతున్న వాటికి సొంత భవనాలు నిర్మించే ఆలోచన చేయకుండా వాటిని నిర్వీర్యం చేస్తున్నారు. హాస్టల్ విద్యార్థులకు రావలసిన నిధులను విడుదల చేయకుండా విద్యార్థులను చదువులకు దూరం చేసే ఆలోచన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వనికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉదయం బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్నం భోజనం ఉంటుందని ప్రభుత్వం చెప్పింది. కానీ ఎక్కడ కూడా బ్రేక్ ఫాస్ట్ ఇంకా ప్రారంభం కాలేదు. కారణాలు చెబుతూ వస్తున్నారు. తెలంగాణ రాష్ట్రానికే మంచి పేరు తెచ్చిపెట్టిన బాసర ట్రిబుల్ ఐటీ నేడు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతుంది. ఏటా పదుల సంఖ్యలో విద్యార్థులు మరణిస్తున్న పాలక ప్రభుత్వాలకు మాత్రం పే డచెవిన పెడుతుంది మరోపక్క యూనివర్సిటీల పరిస్థితి కూడా అగోచరంగా ఉంది. ప్రొఫెసర్స్ అదేవిధంగా నాన్ టీచింగ్ స్టాఫ్ కు సంబంధించిన పోస్టులు భర్తీ చేయడం లేదు. యూనివర్సిటీలని అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది. మాటల్లో చెబుతున్న చేతల్లో జరగడం లేదు. టెక్నికల్ విద్యాంత కూడా నేడు వ్యాపారమైనయింది. డబ్బు ఉన్నోడు మాత్రమే చదువుకునేటువంటి టెక్నికల్ విద్యను ఎందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందో వారికి రెడ్ కార్పొరేట్ ఎందుకు వేస్తుందో నేటికీ ఎవరికి అర్థం కాని పరిస్థితి, మరి పేద ప్రజల యొక్క విద్యార్థులు టెక్నికల్ విద్యను చదువుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ యూనివర్సిటీలను ప్రోత్సహిస్తూ రిజర్వేషన్లు కల్పించకుండా స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా పూర్తిగా విద్యను కార్పొరేట్ ప్రైవేట్ శక్తులకు అప్పజెప్పే ఆలోచన ప్రభుత్వాలు చేస్తున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేటికీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్లో విద్యార్థులకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 250 కోట్లు ఫీజులను విడుదల చేయడం లేదు.ప్రారంభంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించినప్పుడు మాత్రమే విద్యా వ్యవస్థ విద్యార్థులకు విద్య అనేటువంటిది అందుతుందని అలా అందినప్పుడే విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఇక్కడ చదువుతున్నటువంటి వాళ్ళు పేద విద్యార్థులు కాబట్టి వారికి చదువులు దూరం చేయాలనే ఆలోచనతో ప్రభుత్వాలు చేస్తున్న కుట్రను తిప్పి కొట్టాలన్నారు అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యా వ్యవస్థల ఫీజుల దోపిడిని ఇప్పటివరకు అడ్డుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు రాష్ట్రవ్యాప్తంగా అనుమతి లేని పాఠశాలల ముందు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ అధికారులు స్పందించకుండా పోలీసు యంత్రాంగం కార్పొరేషన్ పలకడం సరింది కాదన్నారు విద్యాధికారులు నోటీసులు ఇచ్చి యజమాన్యాలతో లాలూచీ పడుతున్నారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా అధికారులపై ఏసీబీ దాడులు చేయాలని కోరారు విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం నిరసిస్తూ చలో సచివాలయం ముట్టడికి పిలుపునిస్తామని తెలిపారు భవిష్యత్తులో జరిగే కార్యక్రమంలో. విద్యార్థులు ముట్టడిలో భాగస్వాములై విద్యారంగ సమస్యల పరిష్కారానికై ముందుండాలని అన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చందలాపురం మధు, రాజేష్ నాయక్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్, హరీష్, మనోజ్, హరి, నవీన్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో కలిసి రూ.50.73 కోట్లతో రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 19. : రూ.36.65 కోట్లతో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మినీ స్టేడియంల నిర్మాణం, క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపన చేసిన సీఎం రూ.14.08 కోట్లతో గచ్చిబౌలి, ఎల్బీ స్టేడియంలలో బాల బాలికల క్రీడా శిక్షణకు వివిధ అకాడమీలను ప్రారంభించిన సీఎం

శంకుస్థాపనల వివరాలు:

రూ.10 కోట్లతో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొందుర్గ్ మండల కేంద్రంలో మినీ స్టేడియం నిర్మాణం రూ.10 కోట్లతో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని డా.,బీఆర్ అంబేద్కర్ స్టేడియం ఆధునీకరణ రూ.4 కోట్లతో నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో మినీ స్టేడియం నిర్మాణం రూ.4 కోట్లతో వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణంలో మల్టీ పర్పస్ స్టేడియం, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో కోర్ట్స్ నిర్మాణం, క్రికెట్ గ్రౌండ్, వాకింగ్ ట్రాక్ అభివృద్ధి. రూ.3.50 కోట్లతో కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో మినీ స్టేడియం నిర్మాణం రూ.2.65 కోట్లతో మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో మినీ స్టేడియం నిర్మాణం రూ.2.50 కోట్లతో నారాయణపేట్ జిల్లా మక్తల్ మండలం ఉట్కూరులో వాలీబాల్ & కబడ్డీ కోర్ట్స్ నిర్మాణం.





ప్రారంభోత్సవాల వివరాలు:

రూ.5.70 కోట్లతో బాలికల కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన తెలంగాణ టాలెంట్ అకాడమీ ప్రారంభం రూ.5.70 కోట్లతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన తెలంగాణ టాలెంట్ అకాడమీ ప్రారంభం రూ.35.95 లక్షలతో బాలికల కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్ అకాడమీ ప్రారంభం రూ.35.94 లక్షలతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్ అకాడమీ ప్రారంభం రూ.44.50 లక్షలతో బాలికల కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన హాకీ అకాడమీ ప్రారంభం రూ.44.50 లక్షలతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన హాకీ అకాడమీ ప్రారంభం రూ.58.50 లక్షలతో బాలుర కోసం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఫుట్ బాల్ అకాడమీ ప్రారంభం రూ.49 లక్షలతో బాలుర కోసం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన హ్యాండ్ బాల్ అకాడమీ ప్రారంభం

మీరు చిరంజీవిలా బంగీ జంపింగ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ ప్లేసెస్ ఇవే..









రోటీన్ లైఫ్ బోర్ కొడుతోంది.. డిఫరెంట్ గా జీవితంలో కొంత సమయం అయినా గడపాలని కోరుకుంటున్నారా... ఉత్తేజకరమైన సంఘటనలను అనుభవించాలనుకుంటే.. భారతదేశంలో మీకు అనువైన ప్రదేశాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా దైర్యసాహస కార్యక్రమాలను ఇష్టపడేవారు బంగీ జంపింగ్ చేయాలనీ భావిస్తారు. అటువంటి వారు మన దేశంలో ఈ ప్రదేశాలను తప్పక సందర్శించాలి. ఇవి మీ ప్రయాణ ఆనందాన్ని రెట్టింపు చేస్తాయి. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు.

1 / 7

భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది.

2 / 7

రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు. రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు.

3 / 7

లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు. లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు. లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు.

4 / 7

గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది. గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది.

5 / 7

బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు. బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు.

6 / 7

గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది.

ఈ టీ మీ ఆరోగ్యానికి సహజ సంజీవని.. ఉదయాన్నే తాగితే ఆ వ్యర్థాలన్నీ బయటకు

'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలవబడే ఏలకులు కేవలం వంటకాలకు రుచిని జోడించడమే కాకుండా, ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తాయి. పురాతన కాలం నుండి సాంప్రదాయ వైద్యంలో ఉపయోగించబడుతున్న ఈ సుగంధ ద్రవ్యం, టీ రూపంలో తీసుకుంటే శరీరాన్ని శుద్ధి చేసి, నోటి ఆరోగ్యం నుండి గుండె, కాలేయం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఏలకుల టీ తయారీ విధానం, దాని అద్భుతమైన ఆరోగ్య లాభాలను తెలుసుకుని, మీ రోజువారీ జీవనంలో ఈ సహజ సంజీవనిని చేర్చుకోండి యాలకులను 'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలుస్తారు. ఇది భారతదేశం, శ్రీలంక మధ్య అమెరికాలో ఎక్కువగా సాగు చేస్తుంటారు. పురాతన కాలం నుండి వంట సాంప్రదాయ వైద్యంలో దీనిని ఉపయోగిస్తున్నారు. ఇది దాల్చిన చెక్క, జాజికాయ, లవంగాలు అల్లం వంటి వేడిని కలిగించే లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తీపి రుచికరమైన వంటకాలకు రుచిని జోడిస్తుంది. అంతేకాదు ఈ కింది ప్రయోజనాలను కూడా చేకూరుస్తుంది.

నోటి ఆరోగ్యానికి వరం

ఏలకుల టీ నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది నోటి దుర్వాసనను తొలగించి, శ్వాసను తాజాగా, సుగంధంగా ఉంచుతుంది. యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలో బ్యాక్టీరియా వృద్ధిని అడ్డుకుంటాయి, దంతాలు, చిగుళ్ల సమస్యలను తగ్గిస్తాయి.

జీర్ణక్రియ సమస్యలకు పరిష్కారం

ఈ టీ జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక కప్పు టీ తాగితే కడుపు తేలికగా అనిపిస్తుంది.

శరీర శుద్ధి, రోగనిరోధక శక్తి

ఏలకుల్లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నియంత్రించి, కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఈ టీ శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించి, కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి.

బరువు నియంత్రణ, గుండె ఆరోగ్యం

ఏలకుల టీ జీవక్రియను వేగవంతం చేసి, శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది, బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక పొటాషియం కంటెంట్ రక్తపోటును తగ్గించి, రక్తనాళాల ఒత్తిడిని నియంత్రిస్తుంది. రోజూ ఒక కప్పు టీ తాగడం హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

మానసిక ప్రశాంతతకు సహాయం



ఏలకుల టీ మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. ఒత్తిడి, ఆందోళనతో బాధపడేవారికి ఇది సహజ ఉపశమనం అందిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను కాపాడి, మానసిక సంతోషాన్ని పెంచుతుంది.

జాగ్రత్తలుజి

ఏలకులు వేడి స్వభావం కలిగి ఉంటాయి కాబట్టి, అతిగా తీసుకోవడం వల్ల అసౌకర్యం కలగవచ్చు.

గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు వైద్య సలహా తీసుకోవాలి.

అలెర్జీలు ఉన్నవారు తక్కువ మోతాదుతో ప్రారంభించి, శరీర స్పందనను పరిశీలించాలి.

పెళ్లిళ్ల స్పెషల్ నోరూరించే గుమ్మడి వడియాలు.. రుచిగా పెట్టే సులభమైన విధానం!



ఎండాకాలం వచ్చిందంటే చాలు, ప్రతి తెలుగు ఇంటి వాకిలిలోనూ కనిపించే ఒక ప్రత్యేకమైన దృశ్యం గుమ్మడి వడియాలు. బంగారు వర్ణంలో మెరిసే ఈ చిన్న చిన్న ముక్కలు కేవలం రుచికరమైనవే కాదు, మన సంస్కృతిలో ఒక భాగం కూడా. మరి ఈ గుమ్మడి వడియాలను ఈజీగా పక్కా కొలతలతో ఎలా పెట్టుకోవాలి... తయారీ విధానం వంటివి చదివేయండి.. గుమ్మడి వడియాలంటే ఇష్టపడని వారుండరు. ఎండాకాలంలో చేసుకునే నిల్వ ఆహారాల్లో వీటని కచ్చితంగా చేర్చుతుంటారు. ఈ వడియాలను కూరల్లో, పులుసుల్లో వేసుకుంటే ప్రత్యేకమైన రుచి వస్తుంది. మరి, గుమ్మడి వడియాలు టేస్టీగా ఎలా పెట్టాలో తెలుసుకుందాం రండి.

కావలసిన పదార్థాలు:

గుమ్మడికాయ 1 (సుమారు 1 కిలో) బియ్యప్పిండి 1 కప్పు (లేదా మీ గుమ్మడి తురుము యొక్క పరిమాణానికి తగినంత) పచ్చిమిర్చి 2-3 (మీ రుచికి తగినట్లు) అల్లం చిన్న ముక్క (ఒక ఇంచు) జీలకర్ర 1 టీస్పూన్ ఉప్పు రుచికి తగినంత నూనె వడియాలు పెట్టడానికి (ఆప్షనల్)

తయారీ విధానం:

ముందుగా గుమ్మడికాయను శుభ్రంగా కడిగి, దాని తొక్క తీసేయాలి. లోపలి గింజలు, మెత్తటి గుజ్జును పూర్తిగా తొలగించాలి. గుమ్మడికాయను తురుము పీటతో పలుకుగా తురుముకోవాలి. మరీ మెత్తగా కాకుండా కొంచెం బరకగా ఉంటే వడియాలు రుచిగా ఉంటాయి. తురిమిన గుమ్మడి తురుమును ఒక పలుచని కాటన్ గుడ్డలో వేసి గట్టిగా పిండి నీరంతా తీసివేయాలి. ఇది చాలా ముఖ్యమైన దశ. నీరు ఉంటే వడియాలు సరిగ్గా ఎండవు మరియు పాడైపోయే అవకాశం ఉంది.ఒక పెద్ద గిన్నెలో పిండిన గుమ్మడి తురుము వేయాలి. అందులో బియ్యప్పిండి, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, తురిమిన అల్లం, జీలకర్ర రుచికి తగినంత ఉప్పు వేయాలి. ఈ పదార్థాలన్నింటినీ బాగా కలపాలి. పిండి గుమ్మడి తురుముతో కలిసి ముద్దలాగా రావాలి. అవసరమైతే కొద్దిగా బియ్యప్పిండిని కలుపుకోవచ్చు, కానీ మరీ ఎక్కువ పిండి వేయడం వల్ల గుమ్మడి రుచి తగ్గిపోతుంది.

వడియాలకు ప్రిపరేషన్:

ఒక ప్లాస్టిక్ షీట్ లేదా శుభ్రమైన కాటన్ గుడ్డను ఎండలో వేయాలి. మీ చేతులకు కొద్దిగా నూనె రాసుకొని (లేదా నూనె లేకుండానే), తయారుచేసిన మిశ్రమం నుండి చిన్న చిన్న ఉండలుగా తీసుకుని వడియాల ఆకారంలో ఒత్తుకోవాలి. మీకు నచ్చిన ఆకారంలో (చిన్నవి లేదా పెద్దవి) పెట్టుకోవచ్చు. కొందరు గుండ్రంగా పెడతారు, మరికొందరు కొంచెం పొడవుగా పెడతారు. పెట్టిన వడియాలను నేరుగా ఎండలో 2-3 రోజుల పాటు బాగా ఎండబెట్టాలి. ప్రతిరోజూ ఒకసారి వాటిని తిప్పుతూ ఉండాలి, అప్పుడే అన్ని వైపులా సమానంగా ఎండిపోతాయి. వడియాలు గట్టిగా, పూర్తిగా పొడిబారే వరకు ఎండబెట్టాలి. వడియాలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత వాటిని ఒక గాలి చొరబడని డబ్బాలో లేదా కవర్లో నిల్వ చేసుకోవాలి. ఇలా నిల్వ చేసుకుంటే చాలా కాలం పాటు తాజాగా ఉంటాయి.

రుచి కోసం మరికొన్ని చిట్కాలు:

మీరు కావాలంటే కొద్దిగా ఇంగువ కూడా కలపవచ్చు. ఇది వడియాలకు మంచి సువాసనను ఇస్తుంది.

కొంతమంది కొత్తిమీర లేదా కరివేపాకు కూడా సన్నగా తరిగి కలుపుతారు.

పచ్చిమిర్చికి బదులుగా కొద్దిగా కారం కూడా వేసుకోవచ్చు.

ఇలా చేస్తే మీ గుమ్మడి వడియాలు చాలా రుచిగా వస్తాయి. వీటిని వేయించుకొని నేరుగా తినవచ్చు లేదా కూరల్లో, పులుసుల్లో వేసుకొని ఆస్వాదించవచ్చు.

ఈ సమయంలో గోళ్లు కత్తిరిస్తున్నారా..? అయితే ఇది మీకోసమే..!



మన ఇంట్లో పెద్దవాళ్లు తరచూ చెప్పే మాట.. రాత్రిపూట గోళ్లు కత్తిరించవద్దని.. ఇది ఒక సాధారణ సూచనలా అనిపించినా.. దీని వెనుక ఉన్న కారణాలు శాస్త్రం, ఆరోగ్యం, సంప్రదాయ విశ్వాసాలతో చాలా అనుబంధం కలిగి ఉంటాయి. ఈ అలవాటు ఎందుకు వచ్చిందో అర్థం చేసుకోవాలి. పురాతన నమ్మకాల ప్రకారం రాత్రిపూట కొన్ని చెడు శక్తులు ఎక్కువగా తిరుగుతాయట. ఆ సమయంలో గోళ్లు కత్తిరిస్తే ఆ శక్తులు మనకు కష్టాలు కలిగిస్తాయని అనుకునేవారు. కొందరు రాత్రిపూట చంద్రుడి శక్తి చాలా ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు. గోళ్లు తీసేస్తే ఆ శక్తి తగ్గిపోతుందని కూడా భావించేవారు. శాస్త్రంలో కూడా రాత్రిపూట గోళ్లు కత్తిరించడం వల్ల శరీరం సమతుల్యత దెబ్బతింటుందని చెబుతారు. విద్యుత్ అందుబాటులో లేని రోజులలో రాత్రిపూట వెలుతురు చాలా తక్కువగా ఉండేది. అప్పుడు దీపాల వెలుతురులో గోళ్లు కత్తిరించడం ప్రమాదకరం. ఒక్కసారి తప్పుగా కత్తిరిస్తే వేళ్లకు గాయం అయ్యే అవకాశం ఉండేది. అందుకే రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదని చెప్పారు. ఇది పూర్తిగా భద్రతతో సంబంధం ఉన్న విషయం. సాయంత్రం అయ్యాక మన శరీరం నిద్రపోవడానికి తయారవుతుంది. రోజంతా పని చేసి అలిసిపోయిన శరీరం అప్పుడు రెస్ట్ తీసుకోవాలనుకుంటుంది. అలాంటి టైమ్‌లో పదునైన వస్తువులు పట్టుకోవడం, జాగ్రత్తగా చేయాల్సిన పనులు చేయడం మంచిది కాదు. గోళ్లు కత్తిరించడం అంటే చాలా శ్రద్ధగా చేయాల్సిన పని. అలసటగా ఉన్నప్పుడు సరిగ్గా చేయకపోతే ప్రమాదం జరిగే ఛాన్స్ ఉంది. గోళ్లు కత్తిరించినప్పుడు చిన్న చిన్న ముక్కలు కింద పడతాయి. వాటికి బ్యాక్టీరియా లేదా దుమ్ము అంటుకుని ఉండొచ్చు. పగటిపూట లైట్‌లో అవి బాగా కనిపిస్తాయి కాబట్టి వాటిని తీసి పారేయొచ్చు. కానీ రాత్రిపూట మంచం మీద కూర్చొని గోళ్లు కత్తిరిస్తే అవి అక్కడే పడిపోతాయి. పొరపాటున అవి మనం తినే ఆహారంలో కలిసిపోయే ఛాన్స్ ఉంది. అలా జరిగితే ఆరోగ్యం పాడవుతుంది. అంతేకాదు ఆ గోళ్ల ముక్కలకు చీమలు, చిన్న పురుగులు కూడా వస్తాయి. రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదనే సలహా కేవలం మూఢనమ్మకం కాదు. దీనివెనుక భద్రత, పరిశుభ్రత, ఆరోగ్యం, శారీరక స్థితి అన్నీ మిళితమై ఉన్నాయి. పగటిపూట వెలుతురులో గోళ్లు కత్తిరించడం వల్ల గాయాల ప్రమాదం తగ్గుతుంది. అదనంగా పరిశుభ్రంగా ఉండే అవకాశం కూడా ఎక్కువ. నేలపై కాగితం లేదా బట్టను పరచి ఆపై కత్తిరిస్తే గోళ్లు ఒక్కచోట చేరుతాయి. మన పెద్దల సూచనను నిర్లక్ష్యం చేయకుండా వెలుతురు ఉన్న సమయంలో గోళ్లు కత్తించటం మంచి అలవాటు.

జుట్టు రాలడం ఆగాలంటే ఈ నీళ్లు తాగాల్సిందే..! ఇది మంచి టానిక్ లా పని చేస్తుంది..!



ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా మెరిసే జుట్టు కావాలని ఉంటుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం, పెరగకపోవడం, బలహీనత వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో సహజమైన మునగ ఆకుల నీరు బాగా ఉపయోగపడుతుంది. దీన్ని తాగడం వల్ల జుట్టు బలంగా మారుతుంది. మునగ ఆకులు విటమిన్ %లూ, జ, జు, దీ% లను అందిస్తాయి. ఇందులో ఐరన్, జింక్, అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి అన్ని కలిసి జుట్టు మూలాలను బలంగా మార్చడంలో సహాయపడతాయి. ఆకులలో ఉండే పోషకాలు జుట్టు ఎదుగుదలకు అవసరమైన సహజ మార్గం అందిస్తాయి. మునగ గింజలు కూడా శక్తివంతంగా పనిచేస్తాయి. మునగ ఆకుల నీటిని తాగడం వల్ల శరీరానికి శక్తి వస్తుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. తల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు బలంగా, మెత్తగా, ప్రకాశవంతంగా మారుతుంది. తలలో కొత్త జుట్టు మొదలవుతుంది. ఇది సాధారణంగా రసాయనాలు వాడకుండా చక్కగా పెరిగే సహజ మార్గం. గుప్పెడు తాజా మునగ ఆకులను తీసుకొని శుభ్రంగా కడగాలి. వీటిలో ఉండే మురికి తొలగించాలి. తరువాత రెండు కప్పుల నీటిని మరిగించాలి. నీరు మరిగిన తర్వాత అందులో ఆకులను వేసి 10 నిమిషాలు ఇంకా మరిగించాలి. తరువాత వడకట్టి నీరు చల్లార్చి తాగాలి. దీనిని ఖాళీ కడుపుతో తీసుకుంటే బాగా పని చేస్తుంది. మునగకాయలను చిన్న ముక్కలుగా రెండు కట్ చేసుకోవాలి. ఇప్పుడు రెండు కప్పుల నీటిని మరిగించి అందులో ఈ ముక్కలు వేసి 10 నిమిషాలు మరిగించాలి. తరువాత వడకట్టి చల్లబర్చాలి తాగాలి. ఉదయం ఖాళీ కడుపుతో తాగాలి. ఒక కప్పుతో మొదలుపెట్టి, క్రమంగా రెండు కప్పుల వరకు తీసుకోవచ్చు. రుచి సరిగా అనిపించకపోతే తేనె లేదా నిమ్మరసం కొద్దిగా వేసుకోవచ్చు. దీన్ని వారంలో మూడుసార్లు తాగినా సరిపోతుంది. క్రమంగా రెండు నెలలు తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మునగ నీటిని తాగడమే కాకుండా.. తల కడుక్కోవడానికి కూడా వాడొచ్చు. తలపై ఈ నీటిని పోస్తే తల చర్మం చల్లగా ఉంటుంది. దీంతో తలలో రక్త ప్రసరణ మెరుగవుతుంది. జుట్టు బలంగా మారుతుంది. మునగ నీటిలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న విషాలను బయటకు పంపుతుంది. చర్మానికి మెరుపు తీసుకువస్తుంది. జుట్టు ఎదుగుదల క్రమంగా మెరుగవుతుంది.

ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు చెక్ పెట్టొచ్చు..!



అరటి పండు తిన్నాక మిగిలే తొక్కను చాలా మంది వ్యర్థంగా వదిలేస్తారు. కానీ అది జుట్టు సంరక్షణలో అద్భుత ఫలితాలు ఇస్తుంది. సహజంగా దొరికే ఈ తొక్కను సరైన రీతిలో వాడితే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. తల చర్మానికి పోషణ ఇస్తూ కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. అరటి పండు తిన్నాక మిగిలిపోయే తొక్కను చాలా మంది విసిరేస్తారు. కానీ అదే తొక్క జుట్టుకు అద్భుతంగా పనిచేస్తుంది. సరైన రీతిలో వాడితే ఇది జుట్టు రాలడాన్ని తగ్గించటమే కాకుండా కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. ఆరోగ్యంగా జుట్టు పెరగాలంటే దీన్ని ఉపయోగించడం మంచిది.

అరటి తొక్కలో చాలా పోషకాలు

పొటాషియం.. ఇది తలపై తేమను నిలుపుతుంది. తల చర్మం పొడి కాకుండా ఉండేలా చూస్తుంది.

మెగ్నీషియం.. ఇది తల చర్మంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది.

విటమిన్ ఇవి జుట్టు ఫోలికల్స్ కు బలం ఇస్తాయి.

ఇవి జుట్టు రాలే సమస్య తగ్గించడంలో సహాయపడతాయి.

హెయిర్ మాస్క్

పండిన అరటి తొక్క 1, కొబ్బరి నూనె 1 టీస్పూన్, తేనె 1 టీస్పూన్. ఈ మూడు పదార్థాలను బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి 30 నిమిషాలు ఉంచాలి. తర్వాత తల శుభ్రంగా కడగాలి. ఇది తలకు పోషణ అందించి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

అరటి తొక్క వాటర్ వాష్

అరటి తొక్క 1, నీరు 2 కప్పులు. అరటి తొక్కను నీటిలో 10 నిమిషాలు మరిగించాలి. చల్లారిన తర్వాత ద్రవాన్ని వడకట్టాలి. ఈ నీటిని చల్లార్చి తల కడిగిన తర్వాత చివరిగా తలపై పోయాలి. ఇది తల చర్మాన్ని తేమగా ఉంచుతుంది. జుట్టు మెత్తగా మారుతుంది.

అరటి తొక్కతో ఆయిల్

అరటి తొక్క 1, కొబ్బరి లేదా ఆలివ్ నూనె అర కప్పు. ఒక చిన్న పాత్రలో నూనె వేడి చేయాలి. అందులో తొక్క వేసి 10 నిమిషాలు మరిగించాలి. మరిగిన తరువాత వడకట్టి ఒక సీసాలో నిల్వ చేయాలి. ఈ నూనెను తలకు అప్లై చేసి అరగంట తర్వాత తల కడిగితే జుట్టు కాంతివంతంగా మారుతుంది. మీ తల చర్మం సున్నితంగా ఉంటే.. ఈ నూనెను మొదట కొద్దిగా పరీక్షించి చూడటం మంచిది. ఈ నూనెను ఉపయోగించే ముందు చల్లబరచాలి. సాధారణంగా వారానికి ఒక్కసారి ఈ నూనెను వాడితే సరిపోతుంది. అంతకంటే ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం లేదు. కేవలం అరటి తొక్కతో ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. దీనిలో రసాయనాలు లేవు, సైడ్ ఎఫెక్ట్ కూడా ఉండవు. కొద్దికాలం పాటు క్రమంగా వాడితే జుట్టులో మంచి మార్పు కనిపిస్తుంది. ఈ పదార్థాలు సహజమైనవే అయినా..

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు

ఇరాన్‌తో శాంతి ఒప్పందంపై ట్రంప్ సంతకం

కానీ ఒక్క హెచ్చరికతో ప్రపంచం మళ్లీ ఆందోళనలోకి



ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సదస్సు వేదికగా అంతర్జాతీయ రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య దాదాపు నాలుగు నెలలుగా సాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ ఇరు దేశాల అధ్యక్షులు బుధవారం ఒక కీలక మధ్యంతర ఒప్పంద పత్రాన్ని అధికారికంగా విడుదల చేశారు. 1979 నాటి ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా, ఇరాన్ దేశాల అధినేతలు ఇద్దరూ నేరుగా సంతకాలు చేసిన మొట్టమొదటి చారిత్రాత్మక ఒప్పందంగా ఇది నిలిచింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఇద్దరూ ఈ 14-సూత్రాల ఒప్పంద పత్రంపై ఇంగ్లీష్, ఫార్సీ భాషల్లో డిజిటల్ సంతకాలు చేసినట్లు ఇరు దేశాల అధికారులు ధృవీకరించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఇచ్చిన విందుకు ముందు.. చారిత్రాత్మక వెర్సైల్స్ ప్యాలెస్‌లో ట్రంప్ ఈ పత్రంపై సంతకం చేశారు. బుధవారం నుంచే ఈ ఒప్పందం అమల్లోకి వచ్చిందని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. తుది శాశ్వత సంధి కోసం ఇరుపక్షాల మధ్యవర్తులు రాబోయే 60 రోజుల పాటు చర్చలు జరిపేందుకు వీలుగా, అంతకుముందు ఏప్రిల్‌లో ప్రకటించిన తాత్కాలిక కాల్పుల విరమణను లెబనాన్‌తో సహా మరో 60 రోజుల పాటు పొడిగించడం ఈ ఒప్పందంలోని ప్రధానాంశం. ఈ ఒప్పంద పత్రం ప్రకారం లెబనాన్‌తో సహా అన్ని రంగాలలో యుద్ధాన్ని తక్షణమే ముగించడం, వ్యూహాత్మక హోర్ముజ్ జలసంధిలో “ఎటువంటి రుసుము లేకుండా” అంతర్జాతీయ సముద్ర రవాణాను పూర్తిగా పున్ఃప్రారంభించడం, ఇరాన్ ఓడరేవులపై అమెరికా విధించిన నౌకాదళ దిగ్బంధనాన్ని ఎత్తివేయడం, ఇరాన్‌పై ఉన్న ఆర్థిక ఆంక్షలను రద్దు చేయడం, స్తంభింపజేసిన బిలియన్ల డాలర్ల ఇరాన్ ఆస్తులను తక్షణమే విడుదల చేయడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అంతేకాకుండా, యుద్ధంలో దెబ్బతిన్న ఇరాన్ పునర్నిర్మాణం కోసం 300 బిలియన్ డాలర్ల ప్రత్యేక పెట్టుబడి నిధిని ఏర్పాటు చేయనున్నారు. అణ్వాయుధాలను నిర్మించబోమని దశాబ్దాలుగా చేస్తున్న వాగ్దానాన్ని ఇరాన్ ఈ ఒప్పందంలో పునరుద్ఘాటించింది. అలాగే అంతర్జాతీయ అణుశక్తి సంస్థ పర్యవేక్షణలో, తన వద్ద ఉన్న సుసంపన్నం చేసిన యురేనియం నిల్వలను అక్కడికక్కడే “డౌన్-బ్లెండింగ్” (సాంద్రత తగ్గించడం) చేయడానికి కూడా అంగీకరించింది. అయితే, ఆ నిల్వలను దేశం దాటించాలన్న ట్రంప్ డిమాండ్‌ను మాత్రం ఇరాన్ తిరస్కరించింది. ఇరాన్ చేతిలో అణుబాంబు కంటే అత్యంత శక్తివంతమైన ఆయుధం..హోర్ముజ్‌పై బాంబు పేల్చిన అమెరికా.. ఈ ఒప్పందాన్ని జీ7 దేశాల (ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడా, అమెరికా) నాయకులు ఏకగ్రీవంగా స్వాగతించారు. వారు ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేస్తూ లెబనాన్‌లో తక్షణమే కాల్పుల విరమణ జరగాలని డిమాండ్ చేశారు. ఇజ్రాయెల్, ఇరాన్ మద్దతుగల హిజ్బుల్లా దళాల మధ్య ఘర్షణలను తక్షణమే ఆపాలని పిలుపునిచ్చారు. కాగా, ఈ ఒప్పందంపై శుక్రవారం స్విట్జర్లాండ్‌లోని జెనీవా సరస్సు తీరంలో అధికారిక సంతకాల కార్యక్రమం ఉంటుందని అమెరికా పేర్కొనగా.. ఇరు దేశాల అధ్యక్షులు ఇప్పటికే సంతకాలు పూర్తి చేసినందున స్విట్జర్లాండ్‌లో ఎలాంటి ప్రత్యేక కార్యక్రమం ఉండబోదని ఇరాన్ స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితి అనుమతి లేకుండా అమెరికా యుద్ధానికి వెళ్లడాన్ని యూరప్ దేశాలు మొదటి నుండి వ్యతిరేకిస్తూనే ఉన్నాయి. ఈ దాడులను తట్టుకుని నిలబడటమే కాకుండా, బిలియన్ల డాలర్ల ఆంక్షల ఉపశమనాన్ని సాధించడం ద్వారా ఇరాన్ ఈ చర్చల్లో పైచేయి సాధించిందని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరాన్ మతపరమైన ప్రభుత్వం ఇంకా అధికారంలోనే ఉండటం, దాని బాలిస్టిక్ క్షిపణి సామర్థ్యాలు నాశనం కాకపోవడం, హిజ్బుల్లా వంటి సంస్థలకు మద్దతు కొనసాగుతుండటమే దీనికి కారణం. ఇరాన్ క్షిపణులన్నింటినీ ధ్వంసం చేస్తానన్న తన పాత వాగ్దానాన్ని వెనక్కి తీసుకున్న ట్రంప్, ఇతర దేశాల వద్ద క్షిపణులు ఉన్నప్పుడు ఇరాన్ వద్ద లేకపోవడం “అన్యాయం” అవుతుందని వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ ఒప్పందం ద్వారా మధ్యప్రాచ్యంలో శాంతి నెలకొంటుందని, అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతాయని ఆశిస్తున్నట్లు ట్రంప్ పత్రికా సమావేశంలో తెలిపారు. అయితే, తన దూకుడు స్వభావాన్ని ప్రదర్శిస్తూనే... ఒకవేళ ఇరాన్ ఈ ఒప్పంద నిబంధనలను ఉల్లంఘిస్తే మళ్లీ వారిపై బాంబుల వర్షం కురిపిస్తామని, ఇరాన్ అధికారులను హతమారుస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. “నాకు ఆ ప్రవర్తన నచ్చకపోతే, మనం మళ్ళీ వాళ్ళ తల మధ్యలో బాంబులు వేయడం మొదలుపెడతాం” అని వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో చర్చలు జరపనున్న ఇరానీయులను ఆయన “తెలివైన ప్రజలు” అని కూడా అభివర్ణించారు. మరోవైపు, ఇరాన్ ప్రధాన సంధానకర్త మొహమ్మద్ బాఘేర్ ఖాలీబాఫ్ స్పందిస్తూ.. సైనిక చర్య ద్వారా సాధించాలనుకున్న దానికంటే, చర్చల ద్వారా చాలా ఎక్కువ సాధించాం” అని ప్రభుత్వ టెలివిజన్‌లో సంతోషం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో అమెరికా-ఇరాన్ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ, లెబనాన్‌లో హిజ్బుల్లాపై కఠిన వ్యూహాలను అవలంబిస్తున్న ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును ట్రంప్ సున్నితంగా మందలించారు. “నెతన్యాహు మంచి మనిషే, కానీ కొన్నిసార్లు కొంచెం ఉద్రేకపడతారు. హిజ్బుల్లాకు చెందిన వారు ఎవరైనా భవనంలోకి అడుగుపెట్టిన ప్రతిసారీ ఆ భవనాన్ని కూల్చివేయాల్సిన అవసరం లేదు. బిబి, మీరు కొంచెం మృదువుగా వ్యవహరించవచ్చని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ చర్చల్లో భాగం కాని ఇజ్రాయెల్, లెబనాన్‌పై దాడులు చేసే హక్కు తమకు ఉందని వాదిస్తోంది. బుధవారం కూడా దక్షిణ లెబనాన్ ప్రాంతాలలో ఇజ్రాయెల్ వైమానిక, ఫిరంగి దాడులు కొనసాగించగా, హిజ్బుల్లా జరిపిన డ్రోన్ దాడుల్లో ఐదుగురు ఇజ్రాయెల్ సైనికులు గాయపడ్డారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్‌పై యుద్ధాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. దాడుల మొదటి రోజే ఇరాన్ సర్వోన్నత నాయకుడు అయతోల్లా అలీ ఖమేనీ, ప్రధాన సైనిక కమాండర్లు హతమవడంతో ఈ ఘర్షణలు తీవ్ర ప్రాంతీయ సంక్షోభానికి దారితీశాయి. ప్రధానంగా ఇరాన్, లెబనాన్ దేశాలలో 7,000 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, పది లక్షల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఈ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగి, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో తీవ్ర ఆహార సంక్షోభ భయాలు రేకెత్తాయి. అయితే, తాజా అంతర్జాతీయ ఒప్పందం, హోర్ముజ్ జలసంధి పునఃప్రారంభ వార్తలతో ప్రపంచ మార్కెట్లలో బ్రెంట్ క్రూడ్ ధరలు ఒక్కసారిగా బ్యారెల్‌కు 80 డాలర్ల కంటే దిగువకు పడిపోయాయి. అయితే ట్రంప్ మళ్లీ హింసను ప్రేరేపిస్తామని హెచ్చరించిన తర్వాత, ధరలు స్వల్పంగా 1% మేర పుంజుకున్నాయి. రాబోయే 60 రోజుల శాంతి ప్రక్రియ మధ్యప్రాచ్య భవిష్యత్తును నిర్ణయించనుంది.

మొదలైపోయిన ఏఐ దండయాత్ర

భారత్‌లో 37 శాతం ఎంట్రీ-లెవల్ ఉద్యోగాలు మాయం!



మీ ఉద్యోగాన్ని తినేస్తుంది”.. ఈ మధ్య కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఎక్కువగా వినిపిస్తున్న భయం ఇది. చాట్ జీపీటీ, క్లాడ్, కోడెక్స్ వంటి అధునాతన ఏఐ టూల్స్ వాడకం పెరిగిపోతుండటంతో.. భవిష్యత్తులో ముఖ్యంగా ఫ్రెషర్లకు ఉద్యోగాలు దొరకడం కష్టమేనని అంతా భావించారు. అయితే, ఈ మార్పు భవిష్యత్తులో కాదు.. ఆల్రెడీ జరిగిపోయిందని చెప్తోంది ప్రముఖ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ , పియర్సన్ సంయుక్తంగా నిర్వహించిన తాజా స్టడీ. ఈ నివేదిక ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా మూడింట ఒక వంతు ఎంట్రీ-లెవల్ ఉద్యోగాలను ఇప్పటికే ఏఐ సిస్టమ్స్ రీప్లేస్ చేసేశాయి. భారత్‌లో మరింత స్పీడ్! ప్రపంచవ్యాప్తంగా సగటున 33 శాతం ఎంట్రీ-లెవల్ పనులను ఏఐ చూసుకుంటుంటే.. భారతదేశంలో ఈ సంఖ్య ఏకంగా 37 శాతంగా ఉంది. దీన్ని బట్టి చూస్తే పాశ్చాత్య దేశాల కంటే భారతీయ కంపెనీలు చాలా వేగంగా ఏఐ సాంకేతికతను తమ రోజువారీ పనుల్లోకి అడాప్ట్ చేసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. టీసీఎస్ వంటి దిగ్గజాలు కొత్త రిక్రూట్‌మెంట్లు తగ్గించడం, మెటా వంటి గ్లోబల్ కంపెనీలు వేల సంఖ్యలో ఉద్యోగాల కోత విధించిన తరుణంలో ఈ నివేదిక రావడం గమనార్హం. ఇండియా, యూకే, యూఎస్‌లలోని దాదాపు 750 మంది హెచ్‌ఆర్ లీడర్ల అభిప్రాయాల ఆధారంగా ఈ సర్వేను రూపొందించారు. ఇందులో 18 శాతం మంది ప్రతినిధులు.. తమ కంపెనీల్లోని సగానికి పైగా ప్రాథమిక పనులను ఏఐ కే అప్పగించేశామని ఓపెన్‌గా ఒప్పుకున్నారు. ఉద్యోగాలు పోతున్నాయా? రూపాంతరం చెందుతున్నాయా అయితే, ఈ మార్పు వల్ల ఎంట్రీ-లెవల్ ఉద్యోగాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోతాయని కంగారుపడాల్సిన అవసరం లేదని నిపుణులు చెప్తున్నారు. ఏఐ వల్ల ఉద్యోగులపై సాధారణ పనుల భారం తగ్గి, వారు మరింత విలువైన ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టే అవకాశం దొరుకుతుంది. మేనేజర్లుగా మారనున్న ఉద్యోగులు: సర్వేలో పాల్గొన్న 96 శాతం మంది హెచ్‌ఆర్‌లు.. రాబోయే ఐదేళ్లలో ఎంట్రీ-లెవల్ పొజిషన్స్ అన్నీ ‘ఏఐ సిస్టమ్స్‌ను సూపర్‌వైజ్ చేసే’ లేదా ‘మేనేజ్ చేసే’ ఉద్యోగాలుగా మారిపోతాయని అంచనా వేస్తున్నారు. కొత్త రోల్స్ క్రియేషన్: 94 శాతం మంది ప్రతినిధులు.. ఇప్పటివరకు మార్కెట్లోనే లేని సరికొత్త ఉద్యోగాలను ఏఐ సృష్టిస్తుందని నమ్ముతున్నారు. ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్ కూడా గతంలో ఉద్యోగాల నష్టంపై హెచ్చరించినప్పటికీ, తాజాగా తన మాట మార్చారు. “ప్రస్తుతం ఏఐ టూల్స్‌ను ఎక్కువగా వాడుతున్న కంపెనీలే.. కొత్త ఉద్యోగులను కూడా ఎక్కువగా హైర్ చేసుకుంటున్నాయి” అని ఆయన పేర్కొన్నారు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ.. ఏఐ వల్ల ఉద్యోగాలన్నీ పోతాయని ముందే ఒక ముగింపునకు వచ్చేవాళ్లు తప్పుగా ఆలోచిస్తున్నారని విమర్శించారు. ప్రాధాన్యత పెరిగిన తర్వాత కంపెనీల రిక్రూట్‌మెంట్ స్ట్రాటజీ పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు కంపెనీలు టెక్నికల్ నాలెడ్జ్ కంటే ‘హ్యూమన్ స్కిల్స్’ (మానవ నైపుణ్యాలు) కే ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తున్నాయి. సర్వే ప్రకారం 97 శాతం మంది హెచ్‌ఆర్‌లు.. కమ్యూనికేషన్, లీడర్‌షిప్ వంటి ‘సాఫ్ట్ స్కిల్స్’ ఉన్నవారికే ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. 67 శాతం మంది.. గతంలో కంటే ఇప్పుడు ‘లిబరల్ ఆర్ట్స్’ డిగ్రీలు ఉన్నవారిని ఎక్కువగా గౌరవిస్తున్నట్లు తెలిపారు. దీనితో పాటు, నాన్-టెక్నికల్ ఉద్యోగాలకు కూడా ఏఐ పరిజ్ఞానం ఉండటం తప్పనిసరి అవుతోంది. ఇండియాలోని 91 శాతం సంస్థలు.. టెక్నికల్ రంగానికి చెందని అభ్యర్థులకు కూడా ఏఐ స్కిల్స్ ఉండాలని కోరుకుంటున్నాయి. అయితే, ఏఐ ఆధారిత పని వాతావరణానికి సరిపోయే సరైన ప్రతిభ గల అభ్యర్థులను వెతకడంలో 61 శాతం కంపెనీలు ఇబ్బందులు పడుతున్నాయి. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్నవారు కూడా ఏఐ అప్‌స్కిల్లింగ్ కోసం కంపెనీలపై ఒత్తిడి తెస్తున్నారు. మారుతున్న ట్రెండ్‌కు అనుగుణంగా మనల్ని మనం అప్‌డేట్ చేసుకోకపోతే మాత్రం రేపటి రేసులో వెనుకబడిపోవడం ఖాయం!

ఇల్లు కొనకుండానే ప్రతి నెలా చేతికి అద్దె డబ్బులు




ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోన్న నయా బిజినెస్ భారతీయులకు ల్యాండ్ లేదా ఫ్లాట్ కొని, దానిని అద్దెకు ఇవ్వడం ద్వారా ప్రతి నెలా ఆదాయం సంపాదించడం అనేది ఒక సాంప్రదాయ కల. ఒక మంచి ఫ్లాట్ కొనడం, దానికి అద్దెదారులను వెతకడం, ప్రతి నెలా రెంట్ వసూలు చేయడం.. వినడానికి ఇది చాలా బాగుంటుంది. కానీ, నిజ జీవితంలో ప్రాక్టికల్‌గా చూస్తే ఇందులో ఎన్నో తలనొప్పులు ఉన్నాయి. మెట్రో సిటీలలో ప్రాపర్టీ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి, దానికి తగ్గట్టుగా వచ్చే అద్దె శాతం చాలా తక్కువగా ఉంటోంది. దీనికి తోడు మెయింటెనెన్స్ ఖర్చులు, ఇల్లు ఖాళీగా ఉండే కాలం, అద్దెదారులతో వచ్చే గొడవలు ఎలాగూ ఉంటాయి. అందుకే, ఎలాంటి తలనొప్పులు లేకుండా రెంటల్ ఇన్ కమ్ సంపాదించాలనుకునే వారి కోసం ‘రీట్స్’ , ‘ఇన్విట్స్’ రూపంలో ఒక అద్భుతమైన మార్గం అందుబాటులోకి వచ్చింది. పెద్ద ఆఫీస్ కాంప్లెక్స్‌లో మీకూ ఒక చిన్న వాటా! రీట్ అనేది ఒక ప్రత్యేకమైన సంస్థ. ఇది పెద్ద పెద్ద కమర్షియల్ ఆఫీస్ బిల్డింగులు, షాపింగ్ మాల్స్, భారీ వేర్‌హౌస్‌లు, స్టార్ హోటళ్లను కొనుగోలు చేసి మెయింటెన్ చేస్తుంది. ఈ ప్రాపర్టీలను పెద్ద పెద్ద ఐటీ కంపెనీలకు లేదా బ్రాండ్లకు అద్దెకు ఇస్తారు. ఆ కంపెనీల నుండి వచ్చే భారీ అద్దె ఆదాయంలో సింహభాగాన్ని రీట్స్ సంస్థలు తమ ఇన్వెస్టర్లకు డివిడెండ్ల రూపంలో పంచుతాయి. ఇక్కడ మీరు ఒక బిల్డింగ్ మొత్తాన్ని కొనాల్సిన అవసరం లేదు. దేశంలోనే అత్యంత ఖరీదైన కమర్షియల్ ప్రాపర్టీల పోర్ట్‌ఫోలియోలో ఒక చిన్న భాగాన్ని మాత్రమే కొనుగోలు చేస్తారు. ఇక ఇన్విట్ కూడా ఇంచుమించు ఇలాగే పనిచేస్తుంది. కానీ ఇది ఆఫీస్ బిల్డింగులకు బదులుగా.. జాతీయ రహదారులు , పవర్ ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్‌లు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు , టెలికాం టవర్ల వంటి మౌలిక వసతుల ప్రాజెక్టులను నిర్వహిస్తుంది. వీటి ద్వారా వచ్చే టోల్ ఫీజు, కరెంట్ బిల్లుల ఆదాయాన్ని ఇన్వెస్టర్లకు క్రమం తప్పకుండా పంపిణీ చేస్తుంది. ఫిజికల్ ప్రాపర్టీ కంటే ఇవి ఎందుకు బెటర్? తక్కువ పెట్టుబడి: మీ దగ్గర కేవలం రూ. 10,000 లేదా రూ. 50,000 మాత్రమే ఉన్నాయనుకుందాం. ఈ డబ్బుతో మీరు ఒక ఐటీ పార్క్ లో ఆఫీస్ స్పేస్ గానీ, పెద్ద వేర్‌హౌస్ గానీ కొనలేరు. కానీ, ద్వారా మీరు ఆ పెద్ద ఆస్తుల నుండి వచ్చే ఆదాయంలో భాగస్వామి కావచ్చు. ల్యాండ్‌లార్డ్ తలనొప్పులు ఉండవు: అద్దెదారులతో మాట్లాడటం, రిపేర్లు చేయించడం, టాక్సులు కట్టడం వంటి ఏ పనులూ మీరు చేయక్కర్లేదు. ప్రొఫెషనల్ ఫండ్ మేనేజర్లే ఈ బాధ్యతలన్నీ చూసుకుంటారు. సులభంగా నగదుగా మార్చుకోవచ్చు ఒక సొంత ఇల్లు లేదా ఫ్లాట్ అమ్మాలంటే నెలలు లేదా ఏళ్ల సమయం పడుతుంది. అర్జంట్‌గా డబ్బులు కావాలంటే కుదరదు. కానీ, షేర్ మార్కెట్లో లిస్ట్ అయి ఉండే యూనిట్లను మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు కేవలం నిమిషాల వ్యవధిలో అమ్మేసి మీ సొమ్మును వెనక్కి తీసుకోవచ్చు. ఏది ఎంచుకోవాలి ఈ రెండింటిలో ఏది బెస్ట్ అనేది మీ వ్యక్తిగత ఆసక్తిపై ఆధారపడి ఉంటుంది. రీట్స్ పూర్తిగా కమర్షియల్ రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడి నడుస్తాయి. ఐటీ కంపెనీల డిమాండ్, సిటీలలో ఆఫీస్ స్పేస్ అద్దెలు పెరగడం వంటి అంశాలు దీని లాభాలను డిసైడ్ చేస్తాయి. మరోవైపు, ఇన్విట్స్ దేశంలో మౌలిక వసతుల వినియోగంపై ఆధారపడతాయి. హైవేలపై ట్రాఫిక్ పెరగడం, దేశంలో విద్యుత్ డిమాండ్, లాంగ్-టర్మ్ ప్రభుత్వ కాంట్రాక్టులు దీని పనితీరును ప్రభావితం చేస్తాయి. చాలా మంది ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియోను వైవిధ్యభరితంగా మార్చుకోవడానికి ఈ రెండింటిలోనూ ఇన్వెస్ట్ చేస్తుంటారు. సంప్రదాయ పద్ధతిలో మిమ్మల్ని ఒక ఇంటికి యజమానిని చేయకపోయినప్పటికీ.. కోట్లాది రూపాయల పెట్టుబడి లేకుండానే దేశంలోని టాప్ క్లాస్ రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల ద్వారా స్థిరమైన రెంటల్ ఇన్ కమ్ సంపాదించడానికి ఇవి ఒక చక్కని ప్రత్యామ్నాయ మార్గాలు. రెగ్యులర్ ఆదాయంతో పాటు లాంగ్ టర్మ్‌లో క్యాపిటల్ గ్రోత్ కావాలనుకునే వారికి ఇదొక బెస్ట్ మిడిల్ గ్రౌండ్!

పీఎఫ్ ఖాతాదారులకు కేంద్రం అదిరిపోయే గిఫ్ట్



ఈ నెలలోనే అకౌంట్లలోకి 8.25% వడ్డీ డబ్బులు!దేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఒక తీపి కబురు అందించింది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ చందాదారులు తమ పీఎఫ్ అకౌంట్లలో వడ్డీ డబ్బులు ఎప్పుడు పడతాయా అని ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. వారి నిరీక్షణకు తెరదించుతూ.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 26) గానూ డిపాజిట్లపై 8.25 శాతం వడ్డీ రేటును ఖరారు చేస్తూ కేంద్ర ఆర్థిక శాఖ అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ వడ్డీ డబ్బులు ఈ నెలలోనే దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 7 కోట్లకు పైగా ఉద్యోగుల ఖాతాల్లో జమ కానున్నాయి. ఆర్థిక శాఖ గ్రీన్ సిగ్నల్! సాధారణంగా ఈపీఎఫ్ఓ అత్యున్నత నిర్ణాయక మండలి అయిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ వడ్డీ రేటును ప్రతిపాదించిన తర్వాత, దానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం తెలపాల్సి ఉంటుంది. కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ నేతృత్వంలోని సీబీటీ.. గత మార్చి 2, 2026 నాడే ఈ వడ్డీ రేటును 8.25 శాతంగా నిర్ణయించింది. తాజాగా ఫైనాన్స్ మినిస్ట్రీ కూడా దీనికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, కార్మిక శాఖ ఆదేశాల ప్రకారం ఈ నెలలోనే లబ్ధిదారుల అకౌంట్లలో వడ్డీ సొమ్మును డిపాజిట్ చేయడానికి ఈపీఎఫ్ఓ రంగం సిద్ధం చేసింది. కొత్త ఎకోసిస్టమ్‌తో ఇన్స్టంట్‌గా డబ్బులు జమ! గతంలో పీఎఫ్ వడ్డీ అకౌంట్లలో పడటానికి చాలా నెలల సమయం పట్టేది. కానీ, ఇప్పుడు జూఖీ డెవలప్ చేసిన సరికొత్త డిజిటల్ సిస్టమ్ ద్వారా.. కేంద్రం నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే చాలా వేగంగా, నేరుగా కస్టమర్ల అకౌంట్లలో వడ్డీ డబ్బులు క్రెడిట్ అయిపోతాయని అధికారిక వర్గాలు తెలిపాయి. వరుసగా మూడో ఏడాది అదే వడ్డీ రేటు కేంద్ర ప్రభుత్వం వరుసగా మూడో ఏడాది కూడా పీఎఫ్ వడ్డీ రేటును 8.25 శాతం వద్దే స్థిరంగా కొనసాగించింది. ఒకప్పుడు అంటే 2021-22 లో పీఎఫ్ వడ్డీ రేటును 4 దశాబ్దాల కనిష్ట స్థాయి అయిన 8.10 శాతానికి తగ్గించారు. ఆ తర్వాత 2022-23లో దానిని 8.15 శాతానికి, ఆ మరుసటి ఏడాది 8.25 శాతానికి పెంచారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో ఇతర సేవింగ్స్ స్కీమ్స్‌తో పోలిస్తే 8.25 శాతం వడ్డీ రేటు అనేది ఉద్యోగులకు చాలా లాభదాయకమైన విషయమనే చెప్పాలి.గడిచిన కొన్ని ఏళ్లలో పీఎఫ్ వడ్డీ రేట్లు ఎలా మారుతూ వచ్చాయో ఒకసారి పరిశీలిస్తే.. 1977-78 ఆర్థిక సంవత్సరంలో వడ్డీ రేటు 8.00 శాతంగా ఉండేది. ఆ తర్వాత కాలంలో ఇది మారుతూ వచ్చి, 2011-12లో 8.25 శాతానికి చేరింది. తదనంతరం 2012-13లో 8.50 శాతానికి పెరగ్గా, 2013-14 , 2014-15 సంవత్సరాల్లో 8.75 శాతంగా స్థిరంగా కొనసాగింది. 2015-16లో మరింత పెరిగి 8.80 శాతానికి చేరుకుంది. ఆ తర్వాతి సంవత్సరాల్లో క్రమంగా తగ్గుతూ వచ్చింది. 2016-17లో 8.65 శాతానికి, 2017-18లో 8.55 శాతానికి పడిపోయింది. అయితే 2018-19లో మళ్లీ స్వల్పంగా పెరిగి 8.65 శాతానికి చేరినప్పటికీ, 2019-20 నాటికి తిరిగి 8.50 శాతానికి తగ్గింది. కోవిడ్ మహమ్మారి సమయం , ఆ తర్వాత 2020-21, 2021-22 సంవత్సరాల్లో పీఎఫ్ వడ్డీ రేటు నాలుగు దశాబ్దాల కనిష్ట స్థాయి అయిన 8.10 శాతానికి పడిపోయింది. ఆ తర్వాత నెమ్మదిగా కోలుకుంటూ 2022-23లో 8.15 శాతానికి, 2023-24లో 8.25 శాతానికి పెరిగింది. ఇప్పుడు ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరానికి కూడా అదే 8.25 శాతం వడ్డీ రేటును కేంద్రం కొనసాగిస్తోంది. ఫైనాన్స్ మినిస్ట్రీ ఆమోదం వచ్చేసింది కాబట్టి, పీఎఫ్ ఖాతాదారులు ఈ నెలాఖరు కల్లా తమ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ ద్వారా గానీ, ఉమాంగ్ యాప్ లేదా ఈపీఎఫ్ఓ అధికారిక పోర్టల్‌లోకి వెళ్లి గానీ పాస్‌బుక్ చెక్ చేసుకుంటే పెరిగిన వడ్డీ బ్యాలెన్స్ క్లియర్ గా కనిపిస్తుంది!

యాక్సెంచర్ జీతాల పెంపు: 50-50 విధానం



మీ జీతంపై ప్రభావం ఎంత సాధారణంగా కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులకు ఏడాదికి ఒకసారి జీతాల పెంపు ఉంటుంది. బేసిక్ శాలరీపై కొంత శాతం హైక్ ఇస్తుంటారు. దీంతో నెలనెలా వచ్చే జీతం పెరుగుతుంది. కానీ, ప్రపంచ ప్రఖ్యాత ఐటీ సంస్థ యాక్సెంచర్ మాత్రం ఈసారి జీతాల పెంపులో ‘50:50’ అనే కొత్త విధానాన్ని ప్రకటించింది. తమ కంపెనీలో పనిచేస్తున్న సుమారు 7 లక్షల మందికి పైగా ఉద్యోగులకు జీతాల పెంపుపై యాక్సెంచర్ పంపిన ఓ సర్క్యులర్ ఇప్పుడు టెక్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. జీతాల పెంపును ఇకపై రెండు భాగాలుగా విభజించి ఇవ్వాలని నిర్ణయించినట్లు కంపెనీ తెలిపింది. అంటే, శాలరీ హైక్‌ను 50:50గా విభజిస్తున్నారన్నమాట. ఉద్యోగికి ఇచ్చే మొత్తం హైక్‌లో 50% మొత్తాన్ని ఎప్పటిలాగే బేసిక్ శాలరీకి శాశ్వతంగా యాడ్ చేస్తారు. దీనివల్ల నెలవారీ జీతం పెరుగుతుంది. ఇక మిగిలిన 50% మొత్తాన్ని జూన్ నెల జీతంతో పాటు ఒకేసారి వన్-టైమ్ పేమెంట్‌గా బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. ఉదాహరణకు, మీకు 3% జీతం పెంపు లభించిందనుకుందాం. అందులో 1.5% మీ నెలవారీ బేసిక్ శాలరీకి శాశ్వతంగా యాడ్ అవుతుంది. మిగిలిన 1.5% మొత్తాన్ని లెక్కించి, జూన్ నెలలో ఒకేసారి లంప్ సమ్ రూపంలో చేతికి అందిస్తారు. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, కంపెనీ మొత్తం పేరోల్ ఖర్చులను సరిగ్గా నిర్వహించడానికి, అలాగే ఉద్యోగుల చేతిలో తక్షణ నగదు లభ్యతను పెంచడానికే ఈ 50:50 విధానాన్ని తీసుకొచ్చినట్లు యాక్సెంచర్ వివరించింది. ఈ పద్ధతి వల్ల, గతేడాది కంటే ఈసారి ఎక్కువ మంది ఉద్యోగులకు జీతాల పెంపు ఇవ్వగలిగామని కూడా కంపెనీ పేర్కొంది.ప్రమోషన్లు పొందిన ఉద్యోగులకు ఈ కొత్త రూల్ వర్తించదు. వారికి ఎప్పటిలాగే పూర్తి హైక్‌ను బేసిక్ శాలరీకే కలుపుతారు. అలాగే, జూన్‌లో ఇచ్చే ఈ వన్-టైమ్ లంప్-సమ్ పేమెంట్‌కు, డిసెంబర్‌లో ఇచ్చే వార్షిక బోనస్‌కు ఎలాంటి సంబంధం ఉండదు. అది వేరు, ఇది వేరు అని కంపెనీ స్పష్టం చేసింది టీసీఎస్ సంచలన నిర్ణయం: 50 వేల మంది ఉద్యోగులకు క్లాడ్ ఏఐ శిక్షణ, ఇకపై జాబ్ సెక్యూరిటీ దీనిపైనే! అంటే, ఈ ఏడాది ఉద్యోగులకు ఇచ్చే జీతం పెంపులో కొంత భాగం మాత్రమే వారి నెల జీతాన్ని పెంచుతుంది, మిగిలిన సగం జూన్‌లో ఒకేసారి పెద్ద మొత్తంలో అందుతుంది. కంపెనీ తీసుకున్న ఈ నిర్ణయంపై ఉద్యోగుల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. ఒకేసారి వచ్చే పెద్ద మొత్తానికి పన్నుఎలా లెక్కిస్తారనే దానిపై కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ రేట్లు పడిపోతున్నా మనదేశంలో మాత్రం తగ్గవా



కేంద్ర మంత్రి షాకింగ్ రీజన్! అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు గత కొంతకాలంగా భారీగా పడిపోతున్నాయి. దీంతో భారతదేశంలో కూడా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతాయని, సామాన్యుడికి భారీ ఉపశమనం లభిస్తుందని అంతా భావించారు. అయితే, గ్లోబల్ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు ఎంత పడిపోయినా.. మన దేశంలో మాత్రం ఇప్పుడప్పుడే పెట్రోల్ ధరలు తగ్గవని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి గల కారణాలను, దీని వెనుక ఉన్న అంతర్గత వ్యూహాన్ని కేంద్ర సహాయ మంత్రి సురేష్ గోపి తాజాగా వెల్లడించారు. ధరలు వెంటనే ఎందుకు తగ్గవు? అంతర్జాతీయ మార్కెట్‌లో రేట్లు తగ్గగానే దేశీయంగా ధరలను తగ్గించడం సాధ్యం కాదని కేంద్ర మంత్రి వివరించారు. దీని వెనుక కొన్ని ముఖ్యమైన ఆర్థిక సమీకరణాలు ఉన్నాయి.. గత నష్టాల భర్తీ: గతంలో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ఆకాశాన్ని తాకినప్పుడు.. దేశీయ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సామాన్యులపై భారం పడకుండా ఉండేందుకు ఇక్కడ ధరలను పెంచకుండా స్థిరంగా ఉంచాయి. దీనివల్ల ఆ కంపెనీలు వేల కోట్ల రూపాయల నష్టాలను చవిచూశాయి. ఇప్పుడు అంతర్జాతీయంగా రేట్లు తగ్గినప్పుడు వచ్చే లాభాల ద్వారా ఆ పాత నష్టాలను భర్తీ చేసుకోవాల్సి ఉంటుంది. మార్కెట్ ఒడిదుడుకులు: అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు ఎప్పుడు ఎలా మారుతాయో చెప్పలేం. ఈ రోజు తగ్గిన ధరలు, రేపు అంతర్జాతీయ ఉద్రిక్తతల వల్ల మళ్లీ హఠాత్తుగా పెరగవచ్చు. అందుకే, ఒక స్థిరమైన ట్రెండ్ కనిపించే వరకు దేశీయంగా పెట్రోల్ ధరలు ను తగ్గించకుండా వేచి చూసే ధోరణిని అవలంబిస్తారు. ఆయిల్ కంపెనీల స్థిరత్వమే ముఖ్యం భారతదేశం తన ఇంధన అవసరాల కోసం 85 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇలాంటి స్థితిలో దేశీయ ఆయిల్ కంపెనీల ఆర్థిక ఆరోగ్యం చాలా ముఖ్యం. అవి నష్టాల్లో కూరుకుపోతే దేశ ఇంధన భద్రతకే ప్రమాదం ఏర్పడుతుంది. అందుకే, గ్లోబల్ మార్కెట్‌లో ముడిచమురు ధరల పతనం వల్ల వచ్చే లబ్ధిని ఆయా కంపెనీలు తమ బ్యాలెన్స్ షీట్లను బలోపేతం చేసుకోవడానికి ఉపయోగించుకుంటున్నాయని విశ్లేషకులు చెప్తున్నారు ఇన్వెస్టర్లు, వినియోగదారులు ఏం గ్రహించాలి? రిటైల్ వినియోగదారులకు ఇప్పుడప్పుడే లీటర్ పెట్రోల్‌పై పెద్ద మొత్తంలో ధరల తగ్గింపు కనిపించకపోవచ్చు. అయితే, రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించడం ద్వారా లేదా ఆయిల్ కంపెనీలే నేరుగా ధరలను స్వల్పంగా తగ్గించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతానికైతే గ్లోబల్ మార్కెట్‌లో ధరలు తగ్గినప్పటికీ.. దేశీయంగా ధరల తగ్గింపు కోసం మరికొంత కాలం వేచి చూడక తప్పదని కేంద్ర మంత్రి మాటలను బట్టి స్పష్టమవుతోంది!


RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



దేశ విభజన నేపథ్యంలో సన్నీ డియోల్ 'బట్వారా 1947'.. ఆసక్తికరంగా టీజర్!

బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా 'బట్వారా 1947' నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే భావోద్వేగభరిత చిత్రంగా ఈ చిత్రం రాబోతున్నట్లు టీజర్‌ను చూస్తే అర్థమవుతుంది. ఇక ఈ చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా 2026, ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఎ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.

'పెద్ది' రీలోడెడ్.. 5 నిమిషాల కొత్త సీన్లతో థియేటర్లలోకి రామ్ చరణ్ స్పోర్ట్స్ డ్రామా!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న 'పెద్ది' సినిమాకు సంబంధించి మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ఇప్పుడు సరికొత్త 'రీలోడెడ్ వెర్షన్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దాదాపు 5 నిమిషాల 56 సెకన్ల నిడివి గల అదనపు దృశ్యాలను జోడించి నేటి నుంచి థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ కొత్త ఫుటేజ్‌లో కథానాయిక జాన్వీ కపూర్‌కు సంబంధించిన ఎమోషనల్ సీన్స్‌తో పాటు, సీనియర్ నటుడు జగపతి బాబు నటించిన కీలకమైన సన్నివేశం కూడా ఉండటం విశేషం. ఈ అదనపు ఐదున్నర నిమిషాల సీన్స్ సినిమా ఎమోషన్‌ను, డ్రామాను మరో స్థాయికి తీసుకెళ్తాయని మేకర్స్ చెబుతున్నారు. ఇప్పటికే థియేటర్లలో సందడి చేస్తున్న 'పెద్ది'కి ఈ రీలోడెడ్ వెర్షన్ మరింత బూస్ట్ ఇస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ వంటి పాన్ ఇండియా తారాగణం కీలక పాత్రల్లో మెరిశారు. ఏఆర్ రెహమాన్ సంగీతం, రత్నవేలు సినిమాటోగ్రఫీ సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. ఇప్పటికే మాస్, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న 'పెద్ది'.. కొత్త సీన్ల జోడింపుతో బాక్సాఫీస్ వద్ద మరిన్ని రికార్డులు బద్దలు కొడుతుందా అనేది ఆసక్తిగా మారింది. థియేటర్లలో 'పెద్ది' రీలోడెడ్ వెర్షన్‌ను మిస్ అవ్వొద్దని చిత్రయూనిట్ మెగా ఫ్యాన్స్‌కు పిలుపునిచ్చింది.

కాజల్ అగర్వాల్ 'ది ఇండియా స్టోరీ' ఫస్ట్ లుక్ విడుదల.!

బాలీవుడ్ నటులు కాజల్ అగర్వాల్, శ్రేయాస్ తల్పడే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా సోషియో నేషనల్ డ్రామా 'ది ఇండియా స్టోరీ' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. జీ స్టూడియోస్ సమర్పణలో ఎంఐజీ ప్రొడక్షన్స్ ఉ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చెత్తన్ డీకే దర్శకత్వం వహిస్తుండగా, సాగర్ బి. షిండే కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సుమిత్ బగడే, అనితా జాదవ్, వినాయక్ సైదానీ, కల్పేష్ షా, దేవయాని ఖోరటే, ప్రేమ్ జోషి ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా ఉన్నారు. దేశంలో తీవ్రమవుతున్న ఆహార కల్తీ, వ్యవసాయంలో రసాయనాలు, పురుగుమందుల మితిమీరిన వాడకం వెనుక ఉన్న కుంభకోణాల చుట్టూ ఈ చిత్ర కథ సాగనుంది. బాంబే హైకోర్టు నేపథ్యంలో గ్రిప్పింగ్ కోర్టు రూమ్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ పవర్‌ఫుల్ లాయర్ పాత్రలో, శ్రేయాస్ తల్పడే ఆందోళనలో ఉన్న తండ్రి పాత్రలో కనిపించనున్నారు. జీ స్టూడియోస్ ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్న 'ది ఇండియా స్టోరీ' 2026 జూలై 24న హిందీ, తమిళం, తెలుగు భాషల్లో గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది.





విక్టరీ వెంకటేష్, కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్: గ్రాండ్‌గా ప్రారంభమైన పూజా కార్యక్రమాలు!

టాలీవుడ్‌లో మరో భారీ మల్టీస్టారర్ చిత్రానికి అధికారికంగా శ్రీకారం చుట్టుకుంది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ హీరోలుగా తెరకెక్కబోతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ పూజా కార్యక్రమాలు ఈరోజు హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావుతో పాటు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తదితరులు విచ్చేసి సందడి చేశారు. ఇక ఈ సినిమాలో నటించబోయే కథానాయికలకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. ఈ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌లో వెంకీ మామకు జోడీగా నేషనల్ అవార్డ్ విన్నర్ కీర్తి సురేష్ నటిస్తోండగా.. నందమూరి హీరో కళ్యాణ్ రామ్ సరసన టాలెంటెడ్ బ్యూటీ కృతి శెట్టి సందడి చేయనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు నేషనల్ అవార్డ్ గ్రహీత జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా.. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ మరియు జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామ్యం వహిస్తున్నాయి. అనిల్ రావిపూడికి బాగా కలిసివచ్చిన సంక్రాంతి సీజన్‌నే ఈ సినిమాకు కూడా లాక్ చేశారు. 2027 సంక్రాంతి కానుకగా ఈ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. దగ్గుబాటి మరియు నందమూరి వంశాల హీరోలు కలిసి నటిస్తుండటంతో, అనిల్ రావిపూడి మార్క్ కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై అటు అభిమానుల్లో, ఇటు సాధారణ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

కోలీవుడ్‌లో ఫెస్టివల్ ఫైట్.. దీపావళికి తలపడుతున్న రజనీకాంత్, ధనుష్!

కోలీవుడ్‌లో ఈ ఏడాది దీపావళి పండుగకు బాక్సాఫీస్ దగ్గర మరోసారి భారీ వార్‌కు రంగం సిద్ధమవుతోంది. సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ 'జైలర్ 2' షూటింగ్ శరవేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఇప్పటికే 90 శాతం షూటింగ్ పూర్తి చేసుకుని చివరి దశకు చేరుకుంది. ఇక ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్, శాటిలైట్ రైట్స్ కోసం దిగ్గజ ఓటీటీ సంస్థల మధ్య పోటీ నెలకొనగా, డీల్ దాదాపు ఫైనల్ స్టేజ్‌లో ఉంది. అంతేకాదు, ఈ సీక్వెల్‌లో బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో సందడి చేయనున్నాడు. వచ్చే వారం నుంచి హృతిక్ పార్ట్ షూటింగ్‌ను ప్లాన్ చేశారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే 'జైలర్ 2'ను దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. ఇదిలా ఉంటే నటుడు ధనుష్ కూడా అదే దీపావళి రేసులోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ధనుష్ కెరీర్‌లో 55వ చిత్రంగా 'అమరన్' ఫేమ్ రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్ర పోషిస్తుండగా, స్టార్ హీరోయిన్లు సాయి పల్లవి, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్నారు. పాన్ ఇండియా లెవెల్లో భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కూడా దీపావళికే రిలీజ్ చేసే యోచనలో నిర్మాతలు ఉన్నారు. ప్రస్తుతం రెండు టీమ్స్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, చివరి షెడ్యూల్ షూటింగ్స్‌తో బిజీగా ఉన్నాయి. ఒకవైపు రజనీకాంత్ క్రేజ్, మరోవైపు ధనుష్ కంటెంట్.. దీంతో ఈ దీపావళికి కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద గట్టి పోటీ ఖాయమని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. మరి ఈ క్లాష్‌లో ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి.



The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.